


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 22-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 88 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అనూహ్యా హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష

### కింది కోర్టు తీర్పును సమర్థించిన బాంబే హైకోర్టు



ముంబయి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అనూహ్యాపై 'హత్యా'చారం కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో చంద్రభాన్ సనప్‌ను దోషిగా తేలుస్తూ ముంబయిలోని తరువాయి 2లో..

## ప్రభాస్ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్: అతిథి గృహం వ్యవహారంలో ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. యథాతథ స్థితిని కొనసాగించాలని పేర్కొంది. విచారణను వాయిదా వేసింది. గెస్ట్‌హౌస్ సీజ్‌పై సినీ నటుడు ప్రభాస్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేవలం సీజ్ మాత్రమే చేశామని, ఎలాంటి కూల్చివేతలు

# 23న విశాఖకు కేసీఆర్

- విశాఖ శ్రీ శారదాపీఠ సందర్శన
- మహాస్వామి ఆశీస్సుల స్వీకరణ
- రాజశ్యామల దేవాలయంలో
- ప్రత్యేక పూజలు నిర్వహించనున్న సీఎం కేసీఆర్

విశాఖపట్నం/ హైదరాబాద్: తెలంగాణ సీఎం కేసీఆర్ ఈ నెల 23నుంచి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ్ బంగ, దేశ రాజధాని దిల్లీలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ప్రత్యేక విమానంలో సీఎం కేసీఆర్, కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 23న ఉదయం 10గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి విశాఖకు బయల్దేరతారు. విశాఖలో శ్రీ శారద పీఠాన్ని సందర్శిస్తారు. పీఠంలోని రాజశ్యామల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వరూపానందేద్ర సరస్వతి మహా స్వామి ఆశీస్సులు తీసుకుంటారు. ఆ తర్వాత ఒడిశా రాజధాని భువనేశ్వర్ వెళ్తారు. సాయంత్రం 6గంటలకు ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌తో కేసీఆర్ సమావేశం కానున్నారు. 24న కోణార్క్, పూరీ జగన్నాథ్ ఆలయాలను సందర్శిస్తారు. అనంతరం భువనేశ్వర్ చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కోల్‌కతాకు వెళ్తారు. సాయంత్రం బంగాల్ సీఎం మమతా బెనర్జీతో సమావేశమవుతారు. ఆ తర్వాత కాళీమాత దేవాలయాన్ని సందర్శిస్తారు. అదే రోజు రాత్రి దిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 25 నుంచి రెండు, మూడు రోజుల పాటు దిల్లీలోనే కేసీఆర్ బస చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా భేటీ కానున్న ముఖ్యమంత్రి ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతోనూ సమావేశమవుతారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ తరువాయి 2లో..





## శత్రుదుర్భేద్యంగా పోర్టు కమాండ్ కంట్రోల్ రూమ్

- 80 అత్యాధునిక నిఘా కెమెరాలతో పర్యవేక్షణ
- ఎప్పటికప్పుడు రక్షణ కార్యకలాపాల పరిశీలన
- పోర్టు ఛైర్మన్ ఛాంబర్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ
- పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు

విశాఖపట్నం: స్థానిక పోర్టు ట్రస్టులో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పోర్టు అధికారులు ఏర్పాటు చేశారు. దీని ద్వారా పోర్టు కార్యాకలాపాలను ఒకేప్రదేశం నుంచి పరిశీలించే అవకాశం ఉంది. పోర్టులోని కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోర్టు రక్షణ, కార్యాకలాపాలను ఏక కాలంలో పరిశీలించే అవకాశం ఉంటుందని పోర్టు అధికారులు భావిస్తున్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు ద్వారా పోర్టు రక్షణ శత్రు దుర్భేద్యంగా మారుతుందని సీఐఎస్ ఎఫ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఒకే సమయంలో పోర్టులోని వివిధ విభాగాలను సమన్వయం చేయడంతో పాటు అవసరమైన సూచనలు ఆదేశాలు జారీ చేసేందుకు వీలుగా విశాఖపట్నం పోర్టు ట్రస్టులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పోర్టు అధికారులు ఏర్పాటు చేశారు. దీని ద్వారా విశాఖ పోర్టు తరువాయి 2లో..

## కేసీఆర్ ప్రచారానికి వస్తే సంతోషమే



అమరావతి: తెలంగాణలో ఎన్నికల్లో ప్రచారానికి తాను వెళ్లిన నేపథ్యంలో కేసీఆర్ తనకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని చేసిన వ్యాఖ్యలను తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో ప్రస్తావించారు. కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి వస్తే సంతోషమేనని వ్యాఖ్యానించారు. అందరినీ గందరగోళం చేసేందుకే కేసీఆర్ వివిధ రాష్ట్రాల్లో పర్యటనలకు వెళ్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఈవీఎంలపై నమ్మకం రావడంలేదని, పోలైన ఓట్ల కంటే కౌంటింగ్‌లో ఎక్కువ ఓట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. మన ఓటు ఎవరికి పడిందో తెలుసుకోవడం మన ప్రాథమిక హక్కు అని, ఈవీఎంల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. వీవీప్యాట్‌లలో గుర్తు సరిగ్గా పడటంలేదని సీఎం విమర్శించారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక మార్పులు రానున్నాయన్నారు. అందుకు అంతా మానసికంగా సిద్ధపడాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ చేయకుండా ప్రధాని మోదీ 6వ తేదీ రాష్ట్రానికి ఎలా వస్తారని ప్రశ్నించారు.

## ఈ నెల 26 వరకు లోక్‌సభ వాయిదా

### లోక్‌సభ ఎనిమిదో రోజూ సజావుగా సాగని సమావేశాలు .. రాఫెల్, ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్ల హోరు

న్యూఢిల్లీ: శుక్రవారం సభ మొదలైన వెంటనే కాంగ్రెస్ ఎంపీలు రాఫెల్ ఒప్పందాలపై విచారణ జరిపించాలని, టీడీపీ నేతలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేయడంతో గందరగోళం నెలకొంది.

రాఫెల్ ఒప్పందం, ఏపీకి ప్రత్యేక హోదా, కావేరీ వివాదం నేపథ్యంలో లోక్‌సభలో ఎనిమిదో రోజు సమావేశాలు సజావుగా సాగలేదు. ప్రశ్నోత్తరాల సమయంలో కావేరీ నదిపై నిర్మిస్తున్న ఆనకట్టను వ్యతిరేకిస్తూ అన్నాడీఎంకే సభ్యులు నిరసన చేపట్టారు. మరోవైపు వరుస సెలవుల నేపథ్యంలోనూ లోక్‌సభను స్పీకర్ సుమిత్రా తరువాయి 2లో..






## జగన్ రాకతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

### పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో వైఎస్సార్ సీపీ నాయకులు విజయసాయిరెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, సజ్జల రామక ృష్ణారెడ్డి, గట్టు శ్రీకాంత్ రెడ్డి, వాసిరెడ్డి పద్మ, పుత్తా ప్రతాప్ రెడ్డి, ఇక్బాల్, పద్మజ, నారాయణమూర్తిలు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి పార్టీ నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు.

ఈ సందర్భంగా రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఇంత సుదీర్ఘమైన పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని తెలిపారు. దివంగత నేత వైఎస్సార్ ఆశయాలు పుణికిపుచ్చుకుని జననేత ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా తరువాయి 2లో..



# వెలమ ఆత్మీయసభకు భారీ ఏర్పాట్లు

## వెలమ ఆత్మీయసభకు భారీ ఏర్పాట్లు

## సుమారు 15 వేల కుటుంబాలు హాజరుకానున్నట్లు అంచనా

## పార్టీలకతీతంగా ఉత్తరాంధ్ర వెలమ పెద్దల హాజరు

## ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న సంఘ పెద్దలు

మురళీనగర్: విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పనగర్ మామిడి తోట భారీ ప్రాంగణంలో ఉత్తరాంధ్ర వెలమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర వెలమ కుటుంబ సభ్యులందరితో ఆత్మీయ సభను ఈ నెల 23వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర వెలమ సంఘ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, రాష్ట్ర మునిసిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రొంగలి జగన్నాధం, తెలియజేశారు. శుక్రవారం సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న వారు మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలమైన సామాజిక వర్గంగా పేరుగాంచిన వెలమ కులస్తుల కుటుంబాలు అందరూ కలయిక కొరకై ఈ ఆత్మీయ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సభా ప్రాంగణం మొత్తం అన్ని విధాలా వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. మహిళలు, పిల్లల కొరకు ప్రత్యేక ఆట స్థలాలు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి 15 వేల మంది కుటుంబాలతో సహా హాజరు ఔతున్నట్లు తెలియజేశారు. ఈ ఆత్మీయ సభ ఏ పార్టీతో సంబంధం లేని విధంగా పార్టీలకతీతంగా అన్ని పార్టీలలో ఉన్న వెలమ పెద్దలంతా హాజరౌతున్నట్లు తెలియజేశారు. హాజరౌతున్న వారికి మంచినీరు, భోజన వసతులు ఏర్పాట్లు చురుగ్గా చేశామన్నారు.



ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షుడు చలుమూరి అప్పల సత్యనారాయణ, వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బోకం శ్రీనివాస్, అధ్యక్షుడు పాశల సూర్యనారాయణ, కోశాధికారి లాలం జానకీరాం, ఉపాధ్యక్షుడు పి. సన్యాసిరావు, జాయింట్ సెక్రటరీ దరిమిరెడ్డి దేముడు, గుల్లిపల్లి చంద్రమౌళి, అల్లు సూర్యనారాయణ, బొడ్డు ఎర్రునాయుడు మరియు వెలమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు

శ్రీకాకుళం: నిత్యం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం తపించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పుట్టిన రోజును అభిమానుల మధ్య జరుపుకున్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర కొనసాగిస్తున్న జననేత టెక్కలి నియోజకవర్గంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు జననేతకు ఆశీర్వచనం ఇచ్చారు. వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు అక్కడికి భారీగా చేరుకున్నారు. తెలుగు రాష్ట్రాలతోపాటు, విదేశాల్లోని ఆయన అభిమానులు జననేత జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా, ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి గతేడాది జననేత చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయవంతంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

పాదయాత్రలో ఉన్న జననేతను కలిసిన పలువురు పార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, ధర్మన ప్రసాదరావు, శ్రీకాకుళం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తమ్మినేని సీతారాం, సమన్వయకర్త దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, ఎచ్చెర్ల సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్, పలాస సమన్వయకర్త సీదిరి అప్పలరాజు, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు వి కళావతి, కంబాల జోగులు, సీనియర్ నాయకులు పాలవలస రాజశేఖరం, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఉన్నారు.

**జగనన్నకు ఎంపీ కవిత శుభాకాంక్షలు..**

జగన్ అన్నకు శుభాకాంక్షలు చెప్పరా అంటూ ఎంపీ కవితకు ట్వీట్ చేసిన నెటిజన్. జగన్ అన్న.. మెనీ మోర్ హ్యాపీ రిటర్న్ ఆఫ్ ది డే అంటూ స్పందించిన ఎంపీ కవిత.

## సంక్షేమం... ప్రజలకు చేరువ కావాలంటే జగన్ రావాలి

### - పార్టీ నేత అవనాపు విజయ్

విజయనగరం: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే జగనన్న అధికారంలోకి రావాలని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పార్టీ జిల్లా నాయకులు అవనాపు విక్రమ్అన్నారు. జాతీయ అధ్యక్షుడు వై.యస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సతవ వేడుకలు శుక్రవారం స్థానిక అబాద్ వీధిలో ఘనంగా జరిగాయి. ఈవేడుకలను విజయనగరం నియోజకవర్గం మాజీ సమన్వయకర్త అవనాపు విజయ్, అవపాను విజయ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా అవనాపు విజయ్‌కేక్ కట్‌చేసి ప్రారంభించారు. మైనార్టీ నాయకులు మునీర్ ఉర్దు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నిమిత్తం నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం మెగా వైద్యశిబిరంప్రారంభించి ఉచితంగా మందులు, పళ్లు పంపిణీ చేశారు. తరువాత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అవ నాపు విజయ్‌గారు మాట్లాడుతూ వై.యస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాజన్న సువర్ణయుగం జగనన్నకే సాధ్యం అన్నారు.

దాదాపు 8సంవత్సరాలుగా ప్రజల మధ్యన వుంటూ బలహీన వర్గాల కోసం పోరాడుతున్న ఒకే ఒక్కనాయకుడు వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిగారి జన్మదినం సందర్బంగా పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాడు అప్పారావు, పిలకా దేవి, పిళ్లా పద్మ, గంటా చినతల్లి, వైయస్సార్ సీపి నాయ కులు గదుల వెంకటరావు, పిన్నింటి చంద్రమౌళి, మంచాల శివాని, గదుల సత్యలత, ఎర్రంశెట్టి సునీత, కలపర్తి లక్ష్మి, పిలకా శ్రీను, ముల్లు త్రినాధ్, పిళ్లా రామకృష్ణ, పొట్నూరు వెంకటరాజు, ఒమ్మి శ్రీను, మునీర్, కంది అప్పారావు,సుంకరి నారాయణరావు, బాలి యోగీంధ్ర, రెడ్డి రాము, రౌతు చంటి, నీటిపల్లి పృధ్వి, వెంకట్, నవీన్, ఇప్పిలి రామారావు, దత్తి సోమునాయుడు, నారాయణ, బొడ్డు రమణ మరియు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పందుల నియంత్రణ చర్యలకు విఘాతం కలిగిస్తే క్రిమినల్ చర్యలు

### మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్

విజయనగరం : పట్టణంలో పురపాలక సంఘం చేపడుతున్న పందుల నియంత్రణ చర్యలకు విఘాతం కలిగిస్తున్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణంలో పందుల నియంత్రణకు పురపాలక సంఘం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పురపాలక సంఘం చేపడుతున్న చర్యలకు కొంతమంది పందుల పెంపకందారులు అడ్డుపడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, వారిపై చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలో రోజురోజుకు పందుల సంఖ్య పెరుగుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం పందుల నియంత్రనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఇందులోభాగంగా పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణానికి దూరంగా వాటి సంరక్షణకు సంబంధించిన చర్యలపై వివరించడం జరిగిందన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పిఎసిఎస్ ఉద్యోగులు ధర్నా

నాతవరం: తమ డిమాండ్ల పరిష్కారం కోసం పిఎసిఎస్ ఉద్యోగులు శుక్రవారం నాతవరం పిఎసిఎస్ వద్ద ధర్నా చేపట్టారు. ఏపి స్టేట్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ వేతన సవరణ 10 శాతం నుండి 50 శాతానికి పెంచి 1.4.2014 నుండి అమలు చేయాలన్నారు. డిసిసిబి 5వ కేడర్ ఖాళీలలో 50 శాతం పిఎసిఎస్ ఉద్యోగులతో టెస్ట్ లేకుండా సీనియారిటీ ప్రాతిపదికన భర్తీ చేయాలన్నారు. పిఎసిఎస్‌లలో ఏర్పడే ఖాళీలను ఆయా సంఘాలలోని సిబ్బందితోనే భర్తీ చేయాలన్నారు. సహకార ఉద్యోగుల గ్రాట్యూటీ కనీసం 5లక్షలు గానీ లేదా డిసిసిబి ఉద్యోగుల మాదిరి 20 నెలల జీతం లేదా పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటి యాక్టు ప్రకారం చెల్లించాలన్నారు. పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలు పెంపుదల చేయాలన్నారు. సహకార సంఘ రైతులకు 6 వడ్డీ రాయితీ కొనసాగించాలని, 0శాతం వడ్డీ నిధులు విడుదల చేయాలన్నారు. వెంటనే తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరారు.

## సహనం, శాంతి, సర్వమానవ సౌభ్రాతృత్వం క్రీస్తు సందేశం

### - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: సహనం, శాంతి సర్వమానవ సౌభ్రాతృత్వం ఏసు క్రీస్తు సందేశమని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి ఉద్యోగుల క్రిస్టమస్ సెలబ్రేషన్స్‌కు శుక్రవారం ఆయన ముఖ్య అతిధిగా హజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి తోటివాడికి సహకరించడం, సహాయం చేయడం లక్ష్యం కావాలని అభిలషించారు. మనం చేస్తున్న విధి నిర్వహణలో పేదవానికి సహకరించడం ద్వారా మానవత్వాన్ని నిరూపించుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం-ఏకత్వంలో భిన్నత్వం మన రాజ్యాంగ లక్ష్యంగా పేర్కొన్నారు. సమాజహితం కోసం, ప్రతి ఒక్కరు కలసి మెలసి జీవించడం నిజమైన ఉదాహరణగా అభిలషించారు. జివియంసి ఉద్యోగులు ప్రతి సంవత్సరం క్రీస్తు జన్మదిన వేడుకలు (క్రిస్టమస్)ను నిర్వహించుకోవడం పట్ల అబినందనలు తెలిపారు. జీవితంలో, సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. సెక్రటరీ సెక్షన్ పర్యవేక్షకురాలు హెన్నా స్వాగతం పలికారు. చర్చికు సంబంధించిన ఆర్కెస్ట్రా బృందం ఏసుక్రీస్తు ఆరాధనా గీతాలు ఆలపించారు. జె.శాంతకుమారి, విజయ, రాచల్ పట్టా లు బైబిలు సందేశాలు వినిపించారు. వసంతరావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కమిషనర్ హరినారాయణన్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, సి.యం. ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, డిసిఆర్ సోమన్నారాయణ, డిప్యూటి డిఇఓ లక్ష్మినరస, బయాలజిస్ట్ పైడిరాజు, ఇఇలు, జోనల్ కమిష నర్లు, వివిధ సెక్షన్‌ల పర్యవేక్షకులు, జివియంసి సిబ్బంది పాల్గొన్నారు.

## పని చేసే చోట వేధింపులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు

### బొబ్బిలి ఎఎస్పీ గౌతమీ శాలీ

విజయనగరం: విధులు నిర్వహించే కార్యాలయాల్లో ఏమైనా లైంగిక వేధింపులు ఎదురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని. బొబ్బిలి ఎఎస్పీ కుమారి గౌతమీ శాలీ భరోసా ఇచ్చారు. జిల్లా పోలీసుశాఖలో పని చేయుచున్న మహిళా ఉద్యోగులతో ఆర్మ్‌డ్ రిజర్వు సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ - ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే మహిళల రక్షణ, వేధింపుల నిరోధానికి కమిటీలును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కమిటీలో చైర్‌పర్సన్ అధ్యక్షతన ఒక స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు, మహిళా ఉద్యోగులు ఉంటారన్నారు. ఈ కమిటీలు ఎప్పటికప్పుడు ఆ శాఖలో పనిచేసే మహిళా ఉద్యోగులతో సమావేశమై, పనిచేసే ప్రాంతాల్లో ఏమైనా లైంగిక వేధింపులు, ఇతర ఇబ్బందులు ఉంటే ఈ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ కమిటీ ఫిర్యాదులను స్వీకరించి, విచారణ చేపట్టి, మహిళా ఉద్యోగుల రక్షణకు చట్టపరమైన చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు పనిచేసే కార్యాలయాల్లో ఆయా అధికారుల మహిళల రక్షణకు, వేధింపుల నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అనూహ్యా హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష

మహిళా ప్రత్యేక న్యాయస్థానం గతంలో విధించిన ఉరిశిక్షను సమర్థించింది. దేశంలో మహిళలపై హింస పెరుగుతున్నందున నిందితుడిపై మరణ శిక్ష సరైందేనని బాంబే ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. 2015లో ప్రత్యేక కోర్టు విధించిన మరణశిక్షను సవాల్ చేస్తూ అతడు హైకోర్టును ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో ఆ కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి ఉరిశిక్షను విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.

***అసలేం జరిగిందంటే?..***

కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ఎస్తేర్ అనూహ్య ముంబయిలోని అంధేరి పరిసరాల్లో ఉన్న ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేసేది. 2013 డిసెంబర్‌లో ఆమె క్రిస్మస్ సెలవులకు మచిలీపట్నం వెళ్లింది. సెలవుల అనంతరం 2014, జనవరి4న విజయవాడలోని లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌లో ముంబయికి తిరుగుపయనమైంది. కుమార్తెను రైలు ఎక్కించిన తండ్రి సింగవరపు జోనాథన్ సురేంద్రప్రసాద్ ఆ రోజు అనూహ్యతో అర్ధరాత్రి మాట్లాడారు. ఆ సమయంలో సెల్‌ఫోన్ ఛార్జింగ్ లేదని ముంబయి చేరుకున్న తర్వాత ఫోన్ చేస్తానని అనూహ్య చెప్పింది. అనంతరం ఆమె నుంచి సమాచారం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. నిర్మానుష్యంగా ఉండే కంజూర్‌మార్గ్, బాండూప్ ప్రాంతంలో జనవరి 16న సగం కాలిపోయిన మృతదేహం కనిపించింది. సమీపంలో దొరికిన ఆనవాళ్లను బట్టి ఆ మృతదేహం అనూహ్యదిగా పోలీసులు నిర్ధారించారు.

జనవరి 5న తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో చంద్రభాన్.. దొంగతనం చేయాలనే ఉద్దేశంతో లోక్‌మాన్య తిలక్ టెర్మినస్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. అక్కడ అనూహ్యను గమనించి ట్యాక్సీ డ్రైవర్‌గా నటించాడు. రూ.300లకే అంధేరిలోని తన హాస్టల్ వద్ద దించుతానని నమ్మించాడు. ట్యాక్సీలో కాకుండా బలవంతంగా ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని తాను నివాసం ఉండే కార్వేనగర్‌కు రెండు కి.మీ దూరంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై ఘోరానికి ఒడిగట్టాడు. తనను వదిలేయాలని వేడుకున్నా కనికరం చూపకుండా అత్యంత క్రూరంగా ప్రవర్తించి అనూహ్యను హతమార్చాడు. అనంతరం ఆమె మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పటించాడు. దీంతో కేసు విచారణ చేపట్టిన క్రైం బ్రాంచ్ పోలీసులు ఎల్‌టీటీ రైల్వేస్టేషన్, ఆయా పరిసరాల్లో ఉన్న 36 సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాలను పరిశీలించి తొమ్మిది బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారు. కార్వేలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులను కలిసేందుకు వచ్చిన చంద్రభాన్‌ను అరెస్టు చేశారు. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేయడంతో ముంబయి సెషన్స్ కోర్టు (ప్రత్యేక మహిళా న్యాయస్థానం) చంద్రభాన్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది.

## జగన్ రాకతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇంతటి మహా నాయకుడిని అంతమొందించాలని కొందరు దుర్మార్గులు ప్రయత్నించారని.. వారు ఎవరనేది త్వరలోనే బయట పడుతుందని అన్నారు. ఏపీలో దుష్ట పాలన అంతమొందే సమయం దగ్గర పడిందని వ్యాఖ్యానించారు. 2019లో ప్రజలు వైఎస్ జగన్‌ను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

***జగన్ రాకతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం***

రామక ృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్‌లో గ్రామగ్రామాన వైఎస్ జగన్ రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. జననేత జన్మదిన వేడుకను ప్రజలు పండుగలా జరుపుకుంటున్నారు. ఒకసారి విభజనతో మోసపోయిన రాష్ట్రం.. మరోసారి చంద్రబాబు పాలనతో చీకట్లోకి వెళ్లిపోయింది. దీని నుంచి బయటపడటానికి వైఎస్ జగన్ అధికారంలోకి రావాలి. తొమ్మిదేళ్లుగా ఎన్నో పోరాటాలతో రాటుదేలిన వైఎస్ జగన్‌తోనే ఏపీ అభివ ృద్ధి సాధ్యమ'ని తెలిపారు.

***ఇచ్చిన మాటకోసమే జగన్ కట్టుబడి ఉన్నారు***

విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం జాతీయ స్థాయిలో నిబద్దత కలిగి ఉన్న ఏకైక నాయకుడు కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఎన్నో కేసులు పెట్టినప్పటికీ, దాడులు చేస్తున్నా ఆయన ప్రజల ఆశీర్వాదంతో వాటిని ఎదుర్కొంటూ వస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట తప్పకుండా వైఎస్ జగన్ ప్రజల కోసం పోరాడుతున్నారని గుర్తుచేశారు.

***విలువలకు కట్టుబడి ఉన్న నాయకుడు***

ఇక్బాల్ మాట్లాడుతూ.. విలువలకు కట్టుబడి ఉన్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని తెలిపారు. వైఎస్ జగన్ నిజాయితీ కారణంగానే ప్రజాభిమానం వెల్లువలా వస్తోందన్నారు. రానున్న మూడు దశాబ్ధల పాటు వైఎస్ జగన్ సుభిక్ష పాలన ఉండబోతుందని దీమా వ్యక్తం చేశారు. నరకాసుర పాలన అంతం కావడానికి రోజులు దగ్గర పడ్డాయని వ్యాఖ్యానించారు.

గట్టు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ప్రజలు చెప్పుతో కొట్టినట్టు సమాధానం చెప్పారని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలు కూడా చంద్రబాబుకు బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు.

***జగన్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సీఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపిన ఆయన.. నిండు ఆరోగ్యం, ఆనందాలతో హాయిగా ఉండాలంటూ ట్వీట్ చేశారు.

## 23న విశాఖకు కేసీఆర్

యాదవ్‌తోనూ కేసీఆర్ సమావేశం కానున్నారు. దిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారని సమాచారం.

## శత్రుదుర్భేద్యంగా పోర్టు కమాండ్ కంట్రోల్ రూమ్

పటిష్ఠ నిఘా నీడలోకి వెళ్లింది. ఓడరేవు పరిసర ప్రాంతాల్లో మొత్తం 80 అత్యాధునిక నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని అత్యంత నిశితంగా పర్యవేక్షించేలా కంట్రోల్ రూమ్ ను తీర్చిదిద్దారు. సీఐఎస్ఎఫ్ అధికారుల పర్యవేక్షణలో ఉండే విభాగంలో ఒక వైపున గోడమొత్తం నిఘా కెమెరాల దృశ్యాలు కనబడేవిధంగా భారీ తెరను ఏర్పాటు చేశారు. ఇక్కడ వీడియో దృశ్యాలను అత్యంత స్పష్టంగా చూడవచ్చు. 80 నిఘా కెమెరాల్లో నమోదయ్యే దృశ్యాలను కావాల్సిన పరిమాణాల్లో సైతం చూసుకోవచ్చు. అవసరమైనంత మేర జూమ్ చేసుకోవచ్చు. వాటి నుంచి ఫొటోలు కూడా తీసుకునే వెసులుబాటు ఉంది. కమాండ్ కంట్రోల్ విభాగంలో నమోదవుతున్న వీడియో దృశ్యాలను పోర్టు ఛైర్మన్ ఛాంబర్‌లోని టీవీలో కూడా చూసే వెసులుబాటు ఉంది. పోర్టు ఛైర్మన్ ఛాంబర్ నుంచి కూడా ప్రత్యక్ష పర్యవేక్షణ ఇకపై మరింతగా ఉండనుంది.

విశాఖ పోర్టులో కాలుష్య నివారణ అధికారులకు పెద్ద సవాలు. ముఖ్యంగా స్టాక్‌యార్డులో ఉండే బొగ్గు నిల్వల కారణంగా పోర్టు పరిసర ప్రాంతాల్లో చాలా దూరం వరకు తీవ్రమైన కాలుష్య సమస్య తలెత్తుతోంది. దీన్ని నియంత్రించడానికి వీలుగా బొగ్గు నిల్వలపై టార్పాలిన్లు కప్పాలని అధికారులు ఆదేశించారు. బొగ్గు నిల్వల నుంచి కాలుష్యం వెదజల్లకుండా కఠిన ఆదేశాలిచ్చారు. వాటిని స్టాక్‌యార్డులోని నిఘా కెమెరాల ద్వారా గమనిస్తున్నారు. కెమెరాలు లేనిచోట్ల బొగ్గు నిల్వ చేసిన వారు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు వీలుగా మరిన్ని కెమెరాలను స్టాక్‌యార్డుల వద్ద ఏర్పాటుచేస్తున్నారు.

పోర్టు భద్రతను పర్యవేక్షించే సీఐఎస్ఎఫ్ సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచే ఆదేశాలిచ్చే విధంగా అధునాతన సమాచార వ్యవస్థలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఫలితంగా నిఘా కెమెరాల్లో ఎలాంటి అనుమానాస్పద దృశ్యాలు కనిపించినా సమీపంలోని సీఐఎస్ఎఫ్ సిబ్బందికి సమాచారం ఇచ్చి వెంటనే చర్యలు తీసుకుంటారు. కేవలం పోర్టు దైనందిన అవసరాల కోసమే కాకుండా వర్షాల సమయంలో పోర్టు వాతావరణ విభాగం అధికారులకు కూడా సేవలందించనున్నాయి. వర్షాల సమయాల్లో వివిధ కీలక ప్రదేశాల్లో దృశ్యాలను గమనించి వర్షతీవ్రతను బట్టి పోర్టుకు ఎదురయ్యే ముప్పులను కూడా విశ్లేషించేలా చర్యలు తీసుకున్నారు. దృశ్యాల ఆధారంగా కూడా వర్షాల తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారు. వాతావరణ విభాగాన్ని కూడా ఇందులోకి తీసుకురావడానికి వీలుగా చర్యలు చేపట్టారు.

## ప్రభాస్ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

చేపట్టలేదని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్‌పై ఈ నెల 24న కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది.

## ఈ నెల 26 వరకు లోక్‌సభ వాయిదా

మహాజన్ డిసెంబర్ 26 వరకు వాయిదా వేశారు. 27వ తేదీ నుంచి లోక్‌సభ కొనసాగనుంది. శుక్రవారం (డిసెంబర్ 21న) సభ మొదలైన వెంటనే కాంగ్రెస్ ఎంపీలు రాఫెల్ ఒప్పందాలపై విచారణ జరిపించాలని, టీడీపీ నేతలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేయగా.. తమిళనాడు అన్నాడీఎంకే నేతలు కావేరి నదిపై నిర్మాణాలపై అభ్యంతరాలు లేవనెత్తడంతో లోక్‌సభ సజావుగా సాగలేదు. తొలుత మధ్యాహ్నం 12 గంటలకు సభ వాయిదా వేశారు స్పీకర్ సుమిత్రా మహాజన్. వాయిదా అనంతరం సభ ప్రారంభమైనా సభ కొనసాగించే పరిస్థితి లేకపోవడం, క్రిస్మస్‌తో పాటు వరుస సెలవుల నేపథ్యంలో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను 26వ తేదీ వాయిదా వేశారు. 27 నుంచి తిరిగి సభా కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. డిసెంబర్ 24, 26 తేదీలలో క్రిస్మస్ సెలవులు.

మరోవైపు రాజ్యసభలోనూ సమావేశాలు సజావుగా సాగలేదు. సభ్యుల ఆందోళనల పర్వం కొనసాగింది. కీలక అంశాలపై చర్చించాల్సి ఉందని ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభ్యులను కోరినా.. వారు వెనక్కి తగ్గలేదు.

### రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి..

# ప్రగతికి బాటలు వేయండి

- మృతుని కుటుంబానికి చంద్రన్న బీమా అందజేత
- టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు నూకరాజు



భీమునిపట్నంః భీమిలి డివిజన్ 20వ వార్డులో మరణించిన వాడల తాతయ్య (40) కి రాష్ట్రప్రభుత్వం నుండి చంద్రన్న బీమా పథకం ద్వారా 2 లక్షల రూపాయలు మంజూరు చేయడం అయింది. ఇతని భార్య మరియు నామినీ అయినటువంటి వాడల రాధకి ముందస్తుగా 5,000/-లు తెలుగు దేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు, చంద్రన్న బీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మి చేతుల మీదుగా ఇవ్వడం అయింది. మిగిలిన 1 లక్ష 95 వేల రూపాయలు నామినీ బ్యాంకు ఖాతాలో 15 రోజులలో జమ అవుతాయని గంటా నూకరాజు తెలియజేశారు.

ఈ సందర్భంగా డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ ... రాష్టం విడిపోయి నవ్యాంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత పేదప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టడం అయింది. ఎన్నికల మేనిఫెస్టోలో లేని పథకాలు కూడా అవసరాన్ని బట్టి మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకొని అమలు చేయడం అయిందని చెప్పిరి. చంద్రన్మ బీమా, చంద్రన్న పెళ్లికానుక, నిరుద్యోగ భృతి, 50 సంవత్సరాలుకే మత్స్యకారులకు పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, అదేవిధంగా వితంతు, దివ్యాంగుల పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు గతంలో కంటే 5రెట్లు పెంచి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా ముద్రవేసుకోవడం అయింది. 100కు పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో మనరాష్ట్రం ఉందని చెప్పారు. కేవలం రాష్ట్ర అభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న మన ప్రియతమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును మరలా ముఖ్యమంత్రిని చేయాలని అందుకు 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి గెలిపించాలని పిలుపునివ్వడం అయింది.

ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, బుత్తల అప్పారావు, గిడుతూరి శ్రీనివాసరావు, ఊళ్ళ దుర్గారావు పాల్గొన్నారు.

# ఇదిగో పులి..అదిగో ఏనుగు.. ఇక్కడ చావు యవకైపోయింది

విజయనగరం: అక్కడ పట్టపగలు కూడా బతుక్కు రక్షణ లేదు. ఒకవైపు పండిన పంట పకృతి వైపరీత్యాలకు పాడైపోతుంటే... వేరొక ప్రక్క కృరమైన జంతువుల దాడికి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బితుకు, బితుకు మని నిత్యం జీవనం సాగించాల్సిందు. అటవీ శాఖ కూడా అంతుచిక్కని సమస్యగా మారుతున్నాయి జంతు సంచారాలు. అంతంత మాత్రంగానే ఉన్న సిబ్బందితో వాటినుంచి రక్షణ కల్పించేందుకు సాహసించలేకపోతున్నారు. సరిహద్దు రాష్ట్రం ఒరిస్సా నుంచి తరలివస్తున్న ఏనుగులు నిన్నటిదాకా నిద్రలేకుండా చేశాయి. ఇప్పుడు పెద్దపులల సంచారం కూడా భీతావాహం చేస్తున్నాయి.

గరుగుబిల్లి మండలం గిదబ, నందివానివలసలో ఏనుగులు గుంపులు గుంపులుగా వస్తున్నాయి. వేసిన పంటని ఏలాగా మిగల్చడం లేదు. ఎప్పుడు..ఎవరి మీద దాడి చేస్తాయోనని భయం గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకుంటున్నారు. తోటపల్లి శ్రీకోదండ రామాలయం నుంచి తామరచెరువు వద్ద తిష్టవేసుకు కూర్చున్నాయి. ఇక సరిహద్దు సాలూరు సమీపాన్ని పులు హడలెత్తిస్తున్నాయి. కోరాపుట్ జిల్లా కూతవేటు దూరంలో ఉంటుంది. దాని సమీపాన మన గ్రామాలు కూడా కొన్ని ఉన్నాయి.

అక్కడ పులు పట్టపగలు సంచరించడంతో వాటిని చూసి గురువారం స్థానికులు చెట్లు ఎక్కి దాగున్నారు. వాహన దారులు ఎక్కడి అక్కడే పడేసి పరుగులు పెట్టారు. అయినా పులుల ఆకలికి ఒకరు బలి అయ్యారు. ఒక పశువు కూడా కళ్ళ ఎదుటే నిర్జీవమైంది. నోట కరుచుకుని వెళిపోతున్న స్థానికుడ్ని రక్షించలేకపోయారు. ఈ పరిస్థిని అధిగమించాలంటే రెండు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పగడ్భందీగా ప్రణాళిక వేసి పట్టుకుంటేనే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. పంటలు ఎలాగూ మిగలటం లేదు. ప్రాణాలనైనా కాపాడండని వేడుకుంటున్నారు.

# 'కల్వరి బాప్టిస్టు చర్చి భూకబ్జా తగదు'

విశాఖపట్నం: సిబిసిఎస్‌సిలో సభ్యత్వ కలిగి ఉన్న బాప్టిస్టు చర్చి కన్వెన్షన్ పార్సనేజ్‌కు సంబంధించిన భూమిని కబ్జాచేయడానికి ప్రయత్నిస్తే చట్టపరంగా శిక్షకు గురికావాల్సి ఉంటుందని చర్చి చైర్మన్ పివి ప్రసాద్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబిసిఎస్‌సి వారికి సిబిఎం కాంపౌండ్‌లో ఒక సైటు పాస్టరుకు గృహం కట్టుటకు అర్జిపెట్టడం జరిగిందని దానికి సిబిసిఎస్‌సి వారు 600 చదరపు గజాలు ఇచ్చినట్లుగా 1968-69 మినిట్సులో పొదుపర్చడం జరిగిందని అప్పటినుండి 2016 వరకు సుమారు 44 సంవత్సరాలు జివిఎంసికి ఎటువంటి బకాయిలు లేకుండా పన్నులు, విద్యుత్ ఛార్జీలు చెల్లించడం జరిగిందన్నారు. సిబిసిఎస్‌సీ లేకపోవడంతో 2001 ఏడాదిలో తెరపల్లి దైవ సహాయ కుమార్ 3వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి విశాఖ కోర్టులో ఒఎస్ 254/2001 ద్వారా 15 సిబిసిఎస్‌సీ అసోసియేషన్లు ఫేక్ అని సిబిసిఎస్‌సీ పక్షంగా వారు పనిచేయుటకు ఎటువంటి హక్కులేదని కేసు వేయడం జరిగిందని తెలిపారు. దీనిపై సిబిసిఎస్‌సీ ఫేక్ అని ఏవిధమైన మీటిం గులు నిర్వహించడం చేయ రాదని పర్మినెంట్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని దీనిపై ఎవరూ కోర్టులో సవాల్ చేయలేదని దానితో ఆ తీర్పును నేటికి నిలిచి పోయిం దని తెలిపారు. ఈ చర్చిలో మిగిలిన వారికి ఎటువంటి హక్కులేదని తెలిపారు. ఈ సమావేశంలో కల్వరి బాసిస్టు చర్చి ట్రస్టు చైర్మన్ పివి ప్రసాద్, జి మాత్యూపీటర్, డి.కృపాదాస్ కుమార్, కుమార్ రాజ్ , విడివిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'సకాలంలో వినియోగదారుల కేసుల పరిష్కారం'పై సదస్సు

అనకాపల్లి : జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య, మండల వినియోగదారుల మండలి సంయుక్త నిర్వహణలో అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు 'సకాలంలో వినియోగదారుల కేసుల పరిష్కారం' అంశంపై సదస్సు జరుగుతుందని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జరగనున్న ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగదారుల ఫోరం-1 జడ్జి సి.వి.ఎస్.భాస్కరమ్ హాజరవుతారని ఆయన చెప్పారు.

నగదు చెల్లించి వస్తువులు కొనుగోలు చేయడం లేదా సేవలు పొందడంలో మోసాలకు, ఇబ్బందులకు గురయ్యే వారు, ఆన్‌లైన్ వినియోగదారులు 'వినియోగదారుల రక్షణ చట్టం' ద్వారా న్యాయం, నష్టపరిహారం పొందవచ్చున్నారు.

సదస్సుకు జిల్లాలోని వినియోగదారుల సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకావచ్చున్నారు. కాగా వివరాలకు 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఒలింపియాడ్లలో శ్రీ చైతన్య విజయభేరి

నర్సీపట్నంః ఇటీవల నవంబర్ 5, 9వ తేదీల్లో జరిగిన "ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్" ఒలింపియాడ్‌లో నర్సీపట్నం శ్రీ చైతన్య విద్యార్థులు మరొకసారి విజయభేరి మ్రోగించారు. తమ పాఠశాల నుండి 836 మంది విద్యార్థులు ఈ ఒలింపియాడ్ మొదటి స్థాయి పరీక్షకు హాజరు కాగా 146 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి ఫిబ్రవరి 3న జరగబోయే రెండవ స్థాయి పరీక్షకు ఎంపికయ్యారని సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలిపారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా రూపొందిన టెక్నో సిలబస్‌తో పాటు అంకితభావంతో గల ఉపాధ్యాయుల శిక్షణ వల్ల తమ విద్యార్థులు అన్ని ఒలింపియాడ్ పరీక్షల్లో ఘన విజయాలు సాధిస్తున్నారని అందుకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, ఎజిఎం సురేష్ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ మైథిలి, సత్యప్రభ, కన్నబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరిగిన మంచుతో ఇబ్బందులు

కొయ్యూరుః పెరిగిన మంచుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా మరింత పెరిగింది. దీంతో వాహనచోదకులు లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్నారు. రైతులు, విద్యార్థులు చలితో అవస్థలు పడుతున్నారు.

ఉదయం 9గంటలైనా మంచు తెరలు తొలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

# గొప్ప మానవతావాది సుబ్బారావు

## వర్ధంతిసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం



విశాఖపట్నం : సిపిఎం, సిఐటియు కార్యకర్తగా ఉంటూ కార్మికుల సమస్యలపైన, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసిన వ్యక్తి కుంచం సుబ్బారావు. ఎవరికి ఏ సమస్య ఉన్నా నాయకుల దృష్టికి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయడంలో గొప్ప మానవతావాది కామ్రేడ్ సుబ్బారావు అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.లోకనాథం కొనియాడారు. కుటుంబ సభ్యులందరికీ కులాంతర వివాహాలు జరిపి మార్క్సిస్టు పార్టీ విలువలను పాటించడంలో ఆదర్శవంతుడని అన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు సిపిఐ(ఎం) మద్దిపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యాలయంలో జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ప్రథమ వర్ధంతి సభలో లోకనాథం ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ముందుగా కె.లోకనాథం, నగర కార్యదర్శి బి.గంగారావు, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడు, నగర కార్యదర్శి పి.మణి, ఎయు విశ్రాంత నాయకులు పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు, సుబ్బారావు భార్య రమణమ్మలు సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళిర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు రెండు పాటలు పాడి నివాళిర్పించారు.

లోకనాథం మాట్లాడుతూ సుబ్బారావు యూనివర్శిటీలో హాస్టల్ ఉద్యోగంలో చేరి హాస్టల్ కార్మికుల సమస్యలను, యూనివర్శిటీ విద్యార్థుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. పార్టీ, సిఐటియు వేసిన కరపత్రాలు ప్రతి ఒక్కరికీ పంపిణీచేయడంలో ఆయన మంచి పాత్రపోషించారు. పార్టీ సభ్యునిగా చేరి తుదిశ్వాస విడిచేవరకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ పద్ధతులను తూ.చ తప్పకుండా పాటించేవారన్నారు. ఆయన నమ్ముకున్న సిద్ధాంతం కోసం కడవరకూ నిలబడిన వ్యక్తి, నిబద్ధతగల వ్యక్తిని గుర్తుచేసారు. ఆయన కుటుంబాన్నంతటినీ పార్టీకి అంకితం చేయడంతో పాటు సనాతన కుటుంబంలో పుట్టి తన పిల్లలకు కులంతర వివాహాలు చేసారన్నారు. ఈ సమాజమార్పుకు తనవంతు కృషి చేసేవారు అన్నారు. ఆయన పాటించిన, నమ్మిన సిద్ధాంతాన్ని మనం కూడా ముందుకు తీసుకువెళ్ళడంతోనే ఆయన నిజమైన నివాళర్పించినవాళ్ళ మవుతామన్నారు.

నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీలో పనిచేస్తూ హాస్టల్‌లో విద్యార్థుల మన్ననలనందుకున్నారన్నారు. ఎటువంటి పదవులు ఆశించకుండా ఉద్యోగుల, కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు వేసిన కరపత్రాలు విస్తృతంగా పంపిణీచేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళేవారని అన్నారు. ఆయన రిటైర్డ్ అయిన తరువాత కూడా కార్మికులకు, ప్రజలకు అండగా ఉండేవారు. చివరికి ఆయన దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధనకోసం కెజిహెచ్‌కు దానం చేసారని గుర్తుచేసారు. పరిష్కారానికి కృషి చేసేవారని, . పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేసేవారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తేందుకు మనందరం కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

సుబ్బారావు సన్నిహితులు జివిఎన్ చలపతి, ఎయు సీనియర్ నాయకులు పి.అప్పారావు, ఎ అప్పారావు, సి.హెచ్.ఎన్.వి. సత్యన్నారాయణ, ఆర్ఎస్ఆర్‌మూర్తి, అన్నదమ్ములు వెంకటపతి, నర్సింగరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు, గొర్రెలు మేకల పెంపకం దారుల చైర్మెన్ శ్రీరాం, ఆయన పెద్దకుమార్తె సుజాత, ఎవిపద్మావతి, కుమారి తదితరులు పాల్గొని నివాళర్పించారు.

### వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి

## జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వై.యస్.ఆర్.యస్.యు.



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జననేత శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో రక్తదానం మరియు కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రాయూనివర్శిటీ, పొలిటికల్ సైన్స్ & పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా॥పేటేటి ప్రేమానందం గారు మాట్లాడుతూ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి స్ఫూర్తితో రక్తదానం శిభిరం నిర్వహించి, ప్రాణాలను కాపాడటం అభినందనీయమని విద్యార్థులు ఇలాంటి మరెన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారు ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం ప్రజాసంకల్ప యాత్ర మొదలుపెట్టి అనేక లక్షల మందిని ప్రత్యక్షంగా కలుసుకుంటూ అనేక వేల మంది యొక్క సలహాలు, సూచనలు తీసుకుంటూ స్వపరిపాలన యొక్క ఆవశ్యకతను తెలుసుకుంటూ బహిరంగ సభల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ పథకాలను వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారికి మించి పథకాలు పెట్టడానికి కొత్త ప్రభుత్వంతో ఏర్పాటు చేసిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ అనుసరిస్తూ నవరత్నాలు, అమ్మబడి, ఫీజురీఎంబర్స్‌మెంట్, గ్రామాలలో సచివాలయం ద్వారా 16 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యేవరకు వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం నిరంతరం అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.కళ్యాణ్, బి.జోగారావు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.నాని, విద్యార్థి నాయకులు: సుధీర్‌పాల్, క్రాంతికిరణ్, రంజిత్, జీవన్, పవన్, శంకర్, నిషేక్, విజయక్రిష్ణ, వెంకటేష్, జగదీష్, ఆశీస్, లీలాకృష్ణ, శ్రీను మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

सत्यमेव जयते

**వికలాంగుల సాధికారత విభాగము(దివ్యాంగులు)**
**సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**

**సికింద్రాబాద్‌లో దీన్‌దయాళ్ దివ్యాంగుల పునరావాస పథకముపై ప్రాంతీయ సదస్సు**

**తేది: 22 డిసెంబరు, 2018 సమయం: ఉ.10.00 గం.ల నుంచి**
**వేదిక: ఆడిటోరియం, మానసిక వికలాంగుల సాధికారత జాతీయ సంస్థ (ఎన్ఐఇపిఐడి), మనోవికాస్ నగర్, సికింద్రాబాద్, తెలంగాణ**

**ముఖ్యాంశాలు**

దీన్‌దయాళ్ దివ్యాంఉగల పునరావాస పథకము (డిడిఆర్ఎస్) దివ్యాంగుల పునరావాసానికై అంగవైకల్యపు ప్రారంభ జోక్యం, ప్రత్యేక విద్య మరియు సామాజిక మద్దతు తదితర రంగాల్లో పనిచేయు సచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తోంది.

1. ఇపుడు ఈ పథకము సవరించబడి ఆర్థిక సాయం 2.5 రెట్లుకు పెంచబడింది.
2. పట్టణ ప్రాంతాల్లో గ్రాంట్-ఇన్-ఎయిడ్ ట్యాపరింగ్ నిలిపిచేయబడినది.
3. ప్రాజెక్టును అమలు చేయు సంస్థలకు ఇపుడు 10% వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వబడుతుంది. ప్రత్యేక విభాగాలకు సంబంధించి (పథకములో పేర్కొనబడినది), 100% వరకు అనుమతించబడును.
4. దరఖాస్తులను సమర్పించేందుకు ఆన్‌లైను పోర్టల్ సరళీకరించబడింది.
5. దరఖాస్తుల ప్రక్రియ మరియు రాష్ట్ర ప్రభుత్వము ద్వారా సిఫార్సుల పంపుట సరళీకరించబడింది.

పథకపు వివరణాత్మక సమాచారము ఈ విభాగపు వెబ్‌సైట్:www.disabilityaffairs.gov.in లో లభించును.

davp 38117/11/0109/1819

విజయభాను

## సంపాదకీయం

# సొంతబలంతోనే ఎయిమ్స్ సాధ్యం

తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం మన పార్లమెంట్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయం. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలకు అనుగుణంగా గత నాలుగున్నరేండ్లలో మన ప్రజా ప్రతినిధులు పార్లమెంట్ లోపలా బయటా మన డిమాండ్ల సాధనకు నిరంతరం కృషి చేయడం వల్ల కొన్ని సాధించుకున్నాం. మిగతా సాధించుకుంటామనే నమ్మకం ఉన్నది. హైదరాబాద్ శివారులోని బీబీనగర్‌లో ప్రతిష్ఠాత్మకమైన అఖిల భారత వైద్య విజ్ఞానసంస్థ (ఏఐఐఎంఎస్ -ఏయిమ్స్) కోసం నిధుల విడుదలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం కూడా మన రాష్ట్రం నిరంతరం ఒత్తిడి పెట్టడం ద్వారానే సాధ్యమైంది. ఇందుకోసం సుమారు పదకొండు వందల కోట్ల రూపాయలు విడుదల కానున్నాయి. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ కొద్ది నెల లు కీలకమైనవని గుర్తించిన మన ఎంపీలు కేంద్ర మంత్రులను కలిసి మన డిమాండ్లను ప్రస్తావిస్తున్నారు. ఈ క్రమంలో వెనుకబడిన ప్రాంత అభివృద్ధి నిధుల విడుదలకు సుముఖత వ్యక్తమైంది. తాజాగా కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, గోయల్, రవిశంకర్ తదితరులను కలిశారు. దీనివల్ల రైల్వే ప్రాజెక్టులపై ముందడుగు పడ్డది. హైకోర్టు విభజన నిరంతరం ఒత్తిడి తెస్తే తప్ప అయ్యేది కాదు. దీనికి కూడా కేంద్రం నుంచి అనుకూలత వ్యక్తమైంది. గత నాలుగున్నరేండ్లలో మన ఎంపీలు అనేకసార్లు పార్లమెంట్‌లో హైకోర్టు విభజనతో పాటు అనేక సమస్యలను లేవనెత్తడం వల్ల ఫలితాలు ఇప్పుడు మనకు కొంత కనిపిస్తున్నాయి. పార్లమెంట్‌లో మన గొంత వినిపించడం వల్ల, మనకంటూ కొంత బలగం ఉండటం వల్లనే ఈ మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరుతున్నాయనేది స్పష్టం. మన రాష్ట్రానికి సంబంధించిన దాదాపు యాభై ఒక్క డిమాండ్లు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించడం కీలకమైనది. ప్రతి రాష్ట్రంలోని ఒక నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిందే. అయినా ఇందు కోసం మనం ఒత్తిడి తేవాల్సి వస్తున్నది. దీనికోసం మన ఎంపీలు ఇటీవలే కేంద్ర జలవనరుల, ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. గతంలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రధానిని కలిసి ప్రస్తావించిన డిమాండ్లలో ఇది కూడా ఒకటని గుర్తుచేశారు. సీతారామా ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం అనుమతి ఇవ్వడం కూడా మిగిలే ఉన్నది. హైదరాబాద్‌కు చుట్టూరా ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే రవాణా సులభతరం కావడంతో పాటు ఆయా ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయి. దీనిపై చర్చించడానికి మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇంకా అనేక రహదారులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయవలసి ఉన్నది. రాష్ట్ర విభజనకు సంబంధించిన ఇంకా అనేక సమస్యలు ఎటూ తేలకుండా ఉన్నాయి. వీటిపై చొరవ తీసుకొని పరిష్కరించ వలసింది కేంద్రమే. కేంద్రం నిర్లక్ష్యం వల్ల మన అసెంబ్లీ, సచివాలయ భవనాల నిర్మాణం కూడా నిలిచిపోయింది. ఇందుకోసం బైసన్ పోలో గ్రౌండ్ ఇంకా ఇవ్వడం లేదు. మైనార్టీలకు, గిరిజనులకు కోటా పెంపు వంటి అంశాల్లోనూ నిర్లక్ష్యం కనిపిస్తున్నది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాల ప్రతిపాదన కూడా పెండింగ్‌లో ఉన్నది. మన రాష్ట్ర సమస్యలను తీర్చడానికి ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లి ప్రధానిని కలిసి హామీలు పొందిన సందర్భాలున్నాయి. రాష్ట్ర మంత్రులు కూడా కేంద్ర ప్రముఖులను కలిసి సమస్యలను దృష్టికితెచ్చారు. దీనికి అదనంగా ఎప్పటికప్పుడు పార్లమెంట్‌లోని మన సభ్యులు ఒత్తిడి తెస్తున్నారు. పార్లమెంట్‌లో ఇద్దరే ఇద్దరు టీఆర్‌ఎస్ ఎంపీలతో తెలంగాణ సాధిస్తారా అని వెటకారం చేసిన వారి నోళ్ళు మూత పడేవిధంగా సభా కార్యక్రమాలను స్తంభింపచేసి ప్రకంపనలు సృష్టించిన చరిత్ర మన నాయకులది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కూడా అదే స్ఫూర్తితో పార్లమెంట్‌లో మన గొంతు వినిపిస్తున్నాం. విభజన అంశాల్లో మన రాష్ట్రానికి న్యాయం జరుగాలన్నా, మన నీటి హక్కులు కాపాడుకోవాలన్నా మన రాష్ట్రంలో తెలంగాణ రాజకీయ శక్తి అధికారంలో ఉండటం ఎంత అవసరమో, పార్లమెంట్‌లో మన ప్రయోజనాల కోసం పోరాడే ఎంపీలు ఉండటం అంత అవసరం. ఇంతకాలం కేంద్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా, బీజేపీ ఉన్నా తెలంగాణపై వివక్ష ప్రదర్శించడం బాధాకరం. ఇప్పటికీ అనేక సమస్యలతో తెలంగాణ సతమతమవుతున్నా తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పార్లమెంట్‌లో తమ పార్టీ నాయకత్వాల చేత న్యాయం గరిపే ప్రయత్నం చేయడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ సొంత రాజకీయశక్తి మాత్రమే మనకు న్యాయం చేయగలదనే అభిప్రాయం ప్రజలకు ఏర్పడటంలో ఆశ్చర్యం లేదు.

# విశాఖ ఉత్తర కార్యాలయంలో ఘనంగా శ్రీ వైయస్‌జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జనహృదయనేత లిగౌఎం శ్రీలి లివై.యస్.జగన్ మోహన్ రెడ్డిలి గారి 47వ జన్మదినం శుభసందర్భంగా విశాఖ ఉత్తరనియోజికవర్గం కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీలి లికె.కె.రాజు గారిలి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యకరమానికి పార్టీ ముఖ్య నాయకులు,రొంగలి.జగన్నాథం చొక్కాకుల.వెంకటరావు,సనపల.చంద్రమౌళి,కొయ్య.ప్రసాదరెడ్డి,తుల్లి.చంద్ర శేఖర్, గరికిని.గౌరి, శ్వర్ణమని, రెయ్యి వెంకటరమణ,బర్కాత్ అలి,భాకీ.శ్యామ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర,సిటీ,పార్లమెంట్,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కమిటి అధ్యక్షులు, సభ్యులు,పెద్దయెత్తున పాల్గొన్నారు.



**14వ వార్డులో :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జనహృదయనేత లిగౌఎం శ్రీలి లివై.యస్.జగన్ మోహన్ రెడ్డిలి గారి 47వ జన్మదినం శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గం14వ వార్డు నక్కవాని పాలెం జి.వి రమణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీలి లికె.కె.రాజు గారులి మరియు సనపల చంద్రమౌళి, 14 వ వార్డు అధ్యక్షురాలు జి.వి రమణి,కిరణ్ రాజు,రేయ్యి వెంకటరమణ,రాయుడు శ్రీను,జి.వి.రమణా రెడ్డి, కె.చిన్నా,నంభాళ్ల.ఈశ్వర రావు,బి.గోవింద్,స్వామి, శివ బాబ్జీ రెడ్డి, సీతా కుమారి, రవి కుమార్,నిర్మల,ఎన్.విజయ్ కుమార్,ఆర్.కృష్ణ రెడ్డి,బి గురుమూర్తి,జమున,ఎన్.త్రినాథ్,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



**33వ వార్డులో :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జన హృదయనేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డిలి గారి 47వ జన్మదినం శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గం 33 వ వార్డు వేంకటేశ్వర కాలని లో దుప్పాలపూడి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్కూల్ పిల్లలకు బుక్స్,పెన్నులు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీలి లికె.కె.రాజు గారులి మరియు సనపల.చంద్రమౌళి, 34వ వార్డు అధ్యక్షులు పైడి రమణ,కిరణ్ రాజు,రేయ్యి.వెంకటరమణ,రాయుడు శ్రీను,కె.చిన్నా,నంభాళ్ల.ఈశ్వర రావు, గంగా మహేష్,బి.గోవింద్,స్వామి,శివ,ఎస్.తిరుపతి,ఎన్.కుమార్,బి.గణేష్,బి.శ్రీనివాస్, ఎమ్.రాణి,ఎ.మంజుల,ఎమ్. డి,గౌష్,రంజాన్ వల్లి,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

**34వ వార్డులో :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జనహృదయనేతవై.యస్.జగన్ మోహన్ రెడ్డిలి గారి 47వ జన్మదినం శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 34 వ వార్డు వై.ఎస్.ఆర్ నగర్ లో పైడి రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ం సనపల చంద్రమౌళి, 34 వ వార్డు అధ్యక్షులు పైడి రమణ,కిరణ్ రాజు, రేయ్యి వెంకట రమణ, రాయుడు శ్రీను,కె.చిన్నా, నంభాళ్ల ఈశ్వర రావు, బి.గోవింద్, స్వామి, శివ,ఆది లక్ష్మి, సన్ని, ప్రభాకర్ రావు, బాబురావు, రామారావు, నాని బాబు, నారా యణ రావు, దుర్గా, తది తరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



**35వ వార్డులో :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జనప ృదయనేత లివై.యస్.జగన్ మోహన్ రెడ్డిలి 47వ జన్మదినం శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వ వార్డు గాంధీ నగర్ లో కట్టుమూరి.సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేద ప్రజలకు పండ్లు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు వార్డు అధ్యక్షులు కట్టుమూరి.సతీష్,సేనాపతి.అప్పారావు,కె.చిన్నా బి.గోవింద్, కృపా,స్వామి, రామారావు,బుల్లి బాబు,సరోజినీ,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

**20వ వార్డ్ లో :** జగన్మోహన్ రెడ్డి 46వ జన్మదిన సందర్భంగా, 20వ వార్డు అధ్యక్షులు పీతల వాసు ఆధ్వర్యంలో, సెంట్ జోసెఫ్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ( అమెరికన్ హాస్పిటల్ ) వృద్ధులకు అల్పాహారం అందించినారు. మరియు జగదాంబ సెంటర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేసినారు.

ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా, పైడి. వెంకటరమణ మూర్తి విచ్చేసినారు. మరియు జాన్ వెస్లీ ,కనకల ఈశ్వర రావు ,కోరాడ సురేష్ ,మరియు ముఖ్య కార్యకర్తలు హాజరైనారు.

## కవి సమయం

### దేవుని గుడిలో దివ్వెలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెల్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మి మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుని మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వెలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వెలు ॥కర్ష॥

...కవితా రచన
కొయ్యి హరిహరరెడ్డి

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : పూర్ణిమ రా.12.12; మృగశిర రా.12.37; ఉ.వ.6.55ల 8.27

శనివారం 22-12-2018

a **మేషం** : సతీసమేతంగా ఒక పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు.ఊహించని సంఘటనలు జరుగును. ఆప్తిమిత్రులతో విరోధాలు, ప్రయాణాలయందు ఇక్కట్లు, ఆరోగ్యవిషయమై జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం చేస్తారు. b **వృషభం** : చేయి వృత్తి వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం బాగుండును. కొంత ఉపశాంతి కలుగుతుంది. d **మిథునం** : నూతన వ్యవహారాలు లభిస్తాయి. క్లిష్ట సమస్యలనుంచి పరిష్కారం కలుగును. నూతన పరిచయాలు పెరుగును. ఆదాయం బాగుంటుంది. స్పెక్యులేషన్ అనుకూలం, తీర్థయాత్రలు చేయిదురు. d **కర్కాటకం** : కట్టడాల అక్ర మాల నిర్మాణంలో సమస్య లను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తిగా సాగుతాయి. సినిమా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలలో చురు కుగా పాల్గొంటారు. విందులలో పరిమితి పాటిం చండి. e **సింహం** : కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. కళాకారులకు, రచయి తలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. పాత మిత్రుల కలయిక సంతృప్తి నిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభదాయకం. f **కన్య** : బంధువుల ఆకస్మిక రాక ఇబ్బందిని కలిగిస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. రాజకీయాలలో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. g **తుల** : ఎటువంటి సమస్యలనైనా ధీటుగా ఎదుర్కొంటారు. స్త్రీల వాక్ చాతుర్యంనకు, తెలివితేటలకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. శత్రువులు మిత్రులుగా మారుతారు.





### మాకవరపాలెంలో జగన్ జన్మదిన వేడుకలు

: వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మాకవరపాలెంలో ఘనంగా జరిగాయి. పార్టీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు ఆధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి జగన్ అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో కేకుకోసిన యర్రాపాత్రుడు కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. అనంతరం యర్రాపాత్రుడు మాటా ్లడుతూ జగన్‌మోహన్ాండ్డికి ప్రజల్లో ఆదరణ పెరిగిందని, వచ్చే సాధారణ ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చేం దుకు జగన్ చేస్తున్న కృషికి తోడు గ్రామాల్లోని పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయా లన్నారు. వైయస్ఆర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అనం తరం కొండల అగ్రహారం ఇమ్మానుయేల్ ఆసు పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమంలో తాడపాల, పాపయ్యపాలెం, లచ్చన్నపాలెం లక్కరాజు రాజారావు, గాడి జమీలు, పోతల వెంకునాయుడు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో జగన్ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న గణేష్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగ న్మోహనరెడ్డి జన్మదిన వేడుక లను శు క్రవారం నర్సీపట్నంలో వైసిపి నాయకులు అట్ట హాసంగా నిర్వహించారు. నర్సీ పట్నం నియోజకవర్గ కన్వీనర్ పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ వేడుకలను పెదబడ్డేపల్లి వైసిపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు . నాలుగు మండలాల నాయకులు పార్టీ శ్రేణుల మధ్య కేక్ ను కట్ చేసి తమ నాయకునికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన రక్తదాన శిబిరాన్ని తాను స్వయంగా రక్తదానం చేసి గణేష్ ప్రారంభించారు. పార్టీలోని యువకు లంతా తమ నాయకుని జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని ఉత్సాహంగా రక్తదాన శిబిరంలో పాల్గన్నారు . ఈ శిబిరంలో సుమారు 100 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ ఈ ఏడాది కాలంగా పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాలు తెలుసుకుంటున్న తమ నాయకునికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. వచ్చే పుట్టిన రోజు నాటికి తమ నాయకుడిని సిఎం చేసుకునేందుకు మనమందరం కష్టపడి పని చేయాలని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటిరామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, నర్సీపట్నం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సత్య నారాయణ, నాయకులు తమరాన అప్పలనాయుడు, భేతిా ండ్డి విజయ్‌కుమార్, డాక్టర్ రాజశేఖర్, మహిళా నాయకులు కోరుకొండ వరలక్ష్మి, చోటి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొత్తకోటలో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

**రావికమతంలో :** వైయస్.జగన్ జన్మదిన వేడుకలను మండ లంలో ఘనంగా నిర్వహించారు. కొత్తకోటలో వైసిపి నాయ కులు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ, నాయకులు శీలం శంకరరావు, తలారి ఆదిమూర్తి, దంట్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



**గొలుగొండలో :** వైయస్.జగన్ జన్మదిన సందర్భంగా మండ లంలో కొత్తమల్లవరం పాఠశాల విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ చేశారు.

# మంత్రి మల్లాడిని కలిసిన నారాయణమూర్తి



యానాం: పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావును సినీనటుడు దర్శకనిర్మాత ఆర్ నారాయణమూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకుని ముచ్చటించారు. శుక్రవారం సాయంత్రం ఎర్రాగార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో కలుసుకొని పలు అంశాలపై ముచ్చటించారు. బొబ్బిలిలో పొలిటికల్ సినిమా షూటింగ్ విరమించుకుని నేరుగా యానాం చేరుకొని ఆయన మల్లాడిని కలిశారు. అతనిని కలవడానికి కారణాలు ఏమిటని విలేకరులు ప్రశ్నించగా మల్లాడిపై ఉన్న అభిమానంతో కలవడానికి వచ్చానని రాజకీయ అంశాలపై తనకు ఆలోచన లేదని ఆయన స్పష్టంచేశారు. మంత్రి మల్లాడి ఏర్పాటుచేసిన ఓల్డేజ్‌హోం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని రాజకీయ రంగంలో ఉండి ఎవ్వరూ చేయలేని విధంగా అనేక బృహత్తర ప్రాజెక్టులు తీసుకువచ్చి జిల్లాకు యానాంకు కీర్తితీసుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఆయనతో ఫోటో దిగడానికి ఎగబడ్డారు.

# అధికారుల తీరుపై మంత్రి మల్లాడి అసంతృప్తి

యానాం: నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేయడంలో ప్రజా పనుల అధికారులు చేస్తున్న తీరుపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఎర్రాగార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో ప్రజాపనులశాఖ అధికారులతో వివిధ అభివృద్ధిపనులు, ప్రతిపాదనలపై ఆయన నిలదీయగా వారు పనితీరు నచ్చక పోవడంతో ఆ సంతృప్తి, ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులు పనితీరు మెరుగు పరుచుకొని ప్రభుత్వానికి అందచేయవలసిన ప్రతిపాదనను త్వరతగతిన పూర్తిచేసి వెంటనే అందచేసాలా చర్యలు చేపట్టాలని ప్రజా పనుల శాఖ ఇఇ రాందాసును ఆదేశించారు.

ప్రభుత్వం కోరినప్పుడు ప్రతిపాదనలు ఇవ్వకపోతే నిధుల మంజూరు లో జాప్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ఎఇలు ఎంవై హుసేన్, పి. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం గ్రామంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద జననేత వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు మాట్లాడుతూ వైయస్.జగన్మోహన్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా పేదలకు టవల్స్, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు రాయవరపు. భాస్కర రావు, తాడి. సత్యన్నారాయణ, ఎస్సీసెల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బొబ్బరాడ. సత్య వర్రపసాద్.పలివెల. కొండలరావు, నాయకులు కొండపల్లి. అప్పారావు, దడాల. సతీష్, బత్తుల. రవికుమార్, బండారు. అర్జునరావు, ధారా. వెంకటరమణ, గణేషుల.బాబ్జీ సింగంపల్లి. రాము, అమలాపురం. సత్తిబాబు అనసూరి. వెంకట్రావు, తాటిపాక. కృష్ణ, ఆర్లె.సూరిబాబు, సత్తిబాబు, ఖాతా.రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

రావులపాలెం: వైఎస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎంపిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్‌లు పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, పాలు, బిస్కెట్లు పంపినీ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, గొలుగూరి మునిరెడ్డి, కొండేపూడి రామకృష్ణ, పార్టీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ సెజ్ భూ సేకరణ అంతా అక్రమమే : బొలిశెట్టి సత్య
# 28 న జస్టిస్ గోపాల గౌడ పర్యటన



విశాఖపట్నం: కాకినాడ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ప్రత్యేక వాణిజ్య కేంద్రం) పేరిట తెలుగుదేశం ప్రభుత్వం చేసిన భూ సేకరణ అంతా అక్రమమేనని, తక్షణం తిరిగి బాధితులకు చెల్లించాలని జనసేన సీనియర్ నాయకులూ బొలిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు. శుక్రవారం నగరం లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో భూ సేకరణ చట్ట పరిరక్షణ మరియు జీవించే హక్కు పరి రక్షణ వేదిక నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భూ సేకరణ 2013 చట్టాన్ని తుంగలోకి తొక్కడమే కాకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (చాప్టర్ 3 ) ను ఉల్లంఘన కూడా చెయ్యడమే అన్నారు. కాకినాడ లో ప్రయివేట్ పోర్ట్ కోసం తెలుగుదేశం ప్రభుత్వం వీళ్ళ తర్వాత అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సైతం అక్రమ భూ సేకరణను కొనసాగించిందని మండి పడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలు కూడా ఈ అక్రమ భూ సేకరణ ప్రక్రియను కాకినాడ ప్రయివేట్ పోర్ట్ చైర్మన్ కెవి రావు అప్పగించడం చట్ట వ్యతిరేకమేనన్నారు. తెలుగుదేశం అధ్యక్షుడు ఈ ప్రాంత ప్రజలకు తిరిగి అధికారం లోకి వచ్చినట్లయితే బలవంతంగా తీసుకున్న భూములని తిరిగి ఇస్తామని ప్రకటించారని గుర్తు చేసారు. తెలుగుదేశం ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోలేదన్నారు. ఇది భారత దేశ రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 కి పూర్తి విరుద్ధమన్నారు. సింగూరు కేసులో పశ్చిమ బెంగాల్ లో 997 ఎకరాల భూమిని తిరిగి కేవలం 12 వారాల్లోగా తిరిగి వెనక్కి ఇవ్వాలని వామపక్ష పార్టీల అధికారం లోని ప్రభుత్వాన్ని జస్టిస్ గోపాల గౌడ ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కాకినాడ సెజ్ బాధిత ప్రాంతాలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటించడం జరిగిందని, భూ సేకరణ, పరిరక్షణ చట్టం 2013 ను కచ్చితంగా అమలు జరిగేలా ఈ బాధితులకు హామీ ఇవ్వడం జరిగిందని తెలియచేసారు. ఈ కాకినాడ సెజ్ బాధితులకు న్యాయం చేసే విధంగా కేసుని విచారణ జరపి, వీటిని అక్రమంగా స్వాధీనం చేసుకున్న కెవి రావు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా విశాఖపట్నం సీబీఐ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ కాకినాడ సెజ్ ప్రాంతాన్ని ఈ నెల 28 న ప్రత్యక్షంగా పర్యటించి, ఆక్రమిత ప్రాంతాలను పరిశీలించేందుకు జస్టిస్ గోపాల గౌడ్ అంగీకరించినట్టు తెలిపారు. కేఎస్ఈ జెడ్ బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మిరియాల వెంకటరావు ఫౌండేషన్ కు ధన్యవాదములు తెలియచేసారు. ఈ విలేకరుల సమావేశం లో కాకినాడ ఎస్ ఈ జెడ్ పోరాట కమిటీ కన్వీనర్ చింత సూర్యనారాయణ మూర్తి, కమిటీ సభ్యులు యరకం వర ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు తుపాను సహాయం అందచేత

తాళ్లరేవు: గడిమొగ పంచాయతీ పరిధిలో ఉన్న సామాజిక భవనంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు జిల్లా బిసి కార్పొరేషన్ ఎండి ఎం. జ్యోతి జడ్‌పిటిసి సభ్యురాలు రామలక్ష్మీలు తుఫాను సహాయంను అందచేశారు. ఈ సందర్భంగా ఎం.జ్యోతి మాట్లాడుతూ మండలోని 13 మత్స్యకార గ్రామాలలో 5906 మంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరిరి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ లోధా జోసఫ్, ఎంపిటిసి సభ్యులు మల్లాడి వరదరాజు, కె. అప్పారావు, టిడిపి మండల అధ్యక్షుడు డి. సత్యనారాయణ, వి. వీరబాబు, యు. వెంకటేశ్వరరావు, సొల్లంగి, తోటపేట, తదితర గ్రామాలలో తుఫాను సహాయం అందచేశారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ

యానాం: రాజీవ్‌గాంధీ సోషల్ సెక్యూరిటీ స్కీమ్‌లో బాధిత కుటుంబాలకు రూ. 1995000 ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీచేశారు. శుక్రవారం సాయంత్రం మంత్రి మల్లాడి స్వగృహంలో ప్రమాదంలో మరణించిన నల్గురు ఒక్కొక్కరికి రూ. 75 వేలు చొప్పున, దారిద్ర్యరాఖ దిగువ ఉండి చనిపోయిన 55 కుటుంబాలకు ఒక్కొక్కరి రూ. 30 వేలు చొప్పున చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, రేకాడి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వారిచే హెచ్ఐవి రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం రోటరీ క్లబ్ మరియు స్వచ్ఛంద సేవ సంస్థ చైల్డ్ ఫండ్ ఆర్గనైజేషన్ వారు సంయుక్తంగా రిఫరల్ ఆసుపత్రి కత్తిపూడి నందు హెచ్ఐవి బాధితులు వారి పిల్లల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం రిఫరల్ ఆసుపత్రి డాక్టర్ సాల్మాన్ పలు ఆరోగ్య సూత్రములను తెలియజేసారు. ఈ సమావేశానికి హజరైన హెచ్ఐవి బాధితులకు మరియు వారి పిల్లలకు అన్నవరం రోటరీ క్లబ్ వారు సుమారు రు.5,000/- విలువ చేసే పోషకాహార కిట్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా అన్నవరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్,సెక్రటరీ రవి మాష్టారు, సరమర్ల.మధుబాబు, గంటసాల.వెంకట్‌లు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి గ్రస్థులు సంతోషంగా, ధైర్యముగా జీవించాలని భయపడవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీ.భూషణం, టిబీ సూపర్ వైజర్ మల్లెసు, శ్రీనివాస్, రాజేశ్వరి, ప్రసాద్, రిఫరల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాండ్లు పేరుతో ప్రజాసొమ్ముదోపిడి

విశాఖపట్నం: గ్రేటర్‌విశాఖ మున్సిపాల్ కార్పొరేషన్ యూజీడి వ్యవస్థ మెరుగు కోసం 80కోట్లు రూపాయిలకు బాండ్లు రూపంలో విడుదల చేసున్నట్లు కమిషనర్ గారు ప్రకటించడం జివిఎంసి ని మరింత అప్పులు పాలుచేసి, ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడానికే అవుతుంది, గ్రేటర్ విశాఖ పరిదిలో అభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇవ్వవలసిన 900కోట్లు నిధులు ఇవ్వకుండా జివిఎంసిని అప్పుల పాలు చేస్తున్నారు. స్మార్ట్ సిటి పేరుతో ప్రభుత్వాలు తమ భద్యతను తప్పించుకోవాలని చూస్తున్నాయి. ఈ బాండ్లు మూలంగా ప్రతి నెల వడ్డీ రూపంలో కోట్లదిరూపాయిలు జివిఎంసి చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటికే అప్పులలో ఉన్న జివిఎంసి ఈ భారాన్ని ప్రజలుపై మోపుతారు. ఇది పుర్తి ప్రజా వ్యతిరేకమైనది. కావున ఇటువంటి ఆలోచనవిరమించుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖనగర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

### బాలికోన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

రావులపాలెం: శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రధానో పాధ్యాయులు సుబ్బరాజు అధ్యక్షతన భాస్కర హెూటల్ అధినేత సత్యనారాయణ రెడ్డి, పడాల రామృషాణ్ణరెడ్డి, మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి ముఖ్య అతిధులుగా విద్యా కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, ఎస్ఎమ్‌సి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ దంత వైద్య శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు మేడపాటి మురళీ జోగిరెడ్డి, షాలీరెడ్డి దంపతులు పాల్గొని విద్యార్థులకు దంత పరీక్షలునిర్వహించారు. అనంతరం విద్యార్థులకు దంత దంత రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార అలవాట్లు గూర్చి వివరించారు.

# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేసిన ఎమ్మెల్యే వర్మ



కొత్తపల్లి:కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్ర తీరంలో తీరు వెంబడి ఉన్న ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందజేస్తుంది. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. పైతాన్ తుఫాన్ బాధితులకు సుబ్బంపేట షాప్ నెంబర్ 14 , ఉప్పాడ షాప్ నెంబర్ 6,7,8,10,43,44, అమీనాబాద్ షాప్ నెంబర్ 11,12,45, అమరవిల్లి షాప్ నెంబర్ 14, రామన్న పాలు షాప్ నెంబర్ 16,మూలాపేట షాప్ నెంబర్ 26,27,47, కొత్త మూలపేట షాప్ నెంబర్ 28,29,48,పొన్నాడ షాప్ నెంబర్ 15,36,కోనపాపపేట షాప్ నెంబర్ 37,40,షాపుల ద్వారా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్కొక్క రేషన్ కార్డుకు యాభై కేజీల బియ్యం కేజీ కందిపప్పు కేజీ బంగాళ దుంపలు కేజీ ఉల్లిపాయలు అరకేజీ పంచదారను అందజేస్తున్నారు.

శుక్రవారం ఉదయం ప్రతి రేషన్ షాపుకు డీఎస్వో సమీక్షించి సక్రమ పద్ధతిలో బాధితులకు అందచేయాలని రేషన్ డీలర్లకు తెలియపరిచారు. అవకతవకలు జరిగినట్టు జరిగినట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఘనంగా ఐక్య గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు

యానాం: వివిధ ఫాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో యానాం ఐక్య గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రాత్రి జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో యానాం పరిసర ప్రాంతాల ఫాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అంతర్జాతీయ క్రిస్తు ఉపసుకలు అనిల్ కుమార్, వైఎస్ షర్మిళ, ముదునూరి సతీష్‌రాజు, డి. శ్యామ్యుల్‌సాగర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఉద్దేశించి మంత్రి మల్లాడి మాట్లాడుతూ మానవాళి మనుగడకోసం క్రీస్తు బోధించిన బోధనలు అనుసరిణియమని వాటిద్వారా శాంతా స్థాపనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రతియేటా ఆనవాయితీగా ఈ క్రీడామైదానంలో వేడుకలు జరగడం అభినందనీయమాన్నరు. ఈ వేడుకలకు ముమ్మిడివరం, రామచంద్రపురంలకు చెందిన మండలనుండి వేలాదిమంది క్రీస్తు సోదరులు తరలివచ్చి పాల్గన్నారు. రాత్రి 7 నుండి 12 వరకు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి వైఎస్ షర్మిళా యానాం వస్తుందని తెలిసి గ్రామీణ ప్రాంతానుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# ఎల్ఐసి ఏజెంట్ల ఆందోళన



కాకినాడ : అఖిల భారత జీవిత బీమా ఏజంట్ల సమాఖ్య పిలుపు మేరకు ఎల్ఐసి ఏజెంట్లు శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పాలసీ దారులకు బోనస్ పెంచాలని, జిఎస్‌టి రద్దు పరచాలని డిమాండ్ చేసారు. స్థానిక అపోలో అసుపత్రి ఎదుటగల ఎల్ఐసి జోన్ కార్యాలయంవద్ద కేరియర్ ఏజంట్స్ బ్రాంచ్ (సిఎబి)అసోసియేషన్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ రద్దు పరచాలని, పాలసీలపై బోనస్ పెంచాలని గ్రాడ్యూటీలు పెంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగర అధ్యక్షులు వైవిఎస్ సతీష్, కార్యదర్శి పబ్బినీడి ప్రసాద్, ఉపాధ్యక్షుడు తలాటం నారాయణ, సహకార్యదర్శి బివి.కృష్ణమోహన్ పలువురు ఏజెంట్లు పాల్గొన్నారు. ఎఐసి ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు వంగా త్రిమూర్తులు, కార్యదర్శి డి.కాశీ విశ్వేశ్వరరావు, కోశాధికారి ఎఎం.సత్యనారాయణ మూర్తి,ఉపాధ్యక్షుడు శ్యాం, డి.పుత్రరావు, పేరూరి బాజ్జి, ఎస్‌వి.రమణ పలువురు ఏజంట్లు పాల్గొన్నారు.



శుక్రవారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 47వ జన్మదినోత్సవం సందర్భంగా 26వ వార్డులో వార్డు అధ్యక్షుడు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షణ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్‌వెస్లి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ఎ. ఆదివిష్ణురెడ్డి, వైఎస్ఆర్‌సిపి నగర ప్రధాన కార్యదర్శి వి. సుబ్రమణ్యం, వార్డు యూత్ ప్రెసిడింట్ ఎస్.కె. యాసిన్, కార్యకర్తలు జి శ్రీను, పి. రమణమ్మ, ఎన్ రమణ, సుబ్బిరెడ్డి, మహమ్మద్ ఆలీ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ వికలాంగులకు చేయూత



రావులపాలెం : లెప్రసితో దివ్యాంగులుగా మారిన వికలాంగులకు పూర్తిస్థాయిలో పింఛన్లు అందేలా ప్రభుత్వం ధృవపత్రాలు జారీ చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్ ఐఇ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధి ఊబలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధులుగా ఐఇ కుమార్, నేకూరి రాజేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భముగా లెప్రసీ దివ్యాంగ వృద్ధులకు 10 కేజీల బియ్యం అందజేసారు. అనంతరం లెప్రసీ వల్ల దివ్యాంగులైన వార్కి 90 శాతం అర్హత కల్గిన ధృవపత్రాలను జారీ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బద్దా బాలరాజు, యార్లగడ్డ సూరిబాబు, సాగి సత్యనారాయణరాజు, క్లబ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# దట్ ఈజ్ మహాలక్ష్మి టీజర్ విడుదల



తమన్నా నటిస్తున్న సినిమా దట్ ఈజ్ మహాలక్ష్మి. హిందీ సూపర్ హిట్ క్వీన్‌కు తెలుగు రీమేక్ ఇది. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మను కుమారన్ నిర్మాత. అమిత్ త్రివేది సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందిస్తున్నారు. కాగా సినిమా టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో తమన్నా రాజమండ్రి అమ్మాయి పాత్రలో కనిపించారు.

నా పేరు మహాలక్ష్మి.. నేను నా హనీమూన్‌కు వచ్చాను అంటూ తమన్నా తనను తాను పరిచయం చేసుకుంటున్న డైలాగ్‌తో టీజర్ ప్రారంభమైంది. రాజమండ్రిలో ఒక బ్రిడ్జ్ ఉంటది. ఆ బ్రిడ్జ్‌ను ఇలాగ నిల్చోబెడితే మీ ఈఫిల్ టవర్ ఉందికదా.. అది ఉడతలాగా ఉంటది అంటూ రాజమండ్రి అమ్మాయి యాసలో తమన్నా చెప్పే మాటలు నవ్వులు పూయిస్తున్నాయి.

దట్ ఈజ్ మహాలక్ష్మిలో శివానీ దండేకర్, సంజయ్ స్వరూప్, జగపతిబాబు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. క్వీన్ తమిళ వెర్షన్‌లో కాజల్ నటిస్తున్నారు. ప్యారిస్ ప్యారిస్ అనే టైటిల్‌తో దీన్ని విడుదల చేస్తున్నారు. వచ్చే ఏడాది ఈ రీమేక్‌లు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.

# అంతరిక్షం రివ్యూ

కంచె సినిమా నుంచి వైవిధ్యమైన చిత్రాలను ఎంచుకుంటూ తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు వరుణ్ తేజ్. ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో ఎవ్వరూ టచ్ చేయని కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు. ఘాజి చిత్రంతో మంచి పేరు తెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఫిదా, తొలిప్రేమ చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్న వరుణ్.. అంతరిక్షం చిత్రంతో హ్యాట్రిక్ కొడతారా? చూద్దాం.

కథేంటంటే: దేవ్ (వరుణ్‌తేజ్) ఓ వ్యోమగామి. రష్యాలో శిక్షణ పొంది పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటాడు. అతనికి ఓ సవాలు ఎదురవుతుంది. విప్రయాన్ అనే శాటిలైట్ కక్ష్యలోకి వెళ్లాక విఫలం అవుతుంది. దాని వల్ల మిగిలిన ఉపగ్రహాలకు నష్టం వాటిల్లుతుంది. దాన్ని సరిచేయకపోతే ప్రపంచవ్యాప్తంగా కమ్యునికేషన్ వ్యవస్థ నాశనం అవుతుంది. ఇది భారతదేశ కీర్తి ప్రతిష్టలకు సంబంధించిన విషయంగా మారుతుంది. దానిని డీకోడ్ చేయడానికి దేవ్ అవసరం ఏర్పడుతుంది. అయితే అప్పటికే తన ఉద్యోగాన్ని వదిలేసి దేవ్ దూరంగా వెళ్లిపోతాడు. అసలు దేవ్ ఎందుకు వెళ్లిపోయాడు? ఈ విప్రయాన్ సవాలును దేవ్ స్వీకరించాడా? లేదా? అంతరిక్షంలో భారతదేశ కీర్తి పతాకాన్ని దేవ్ ఎలా ఎగురవేశాడు? అన్నదే కథ.





ఎలా ఉందంటే: అంతరిక్షానికి సంబంధించిన కథ అనగానే మనకు హాలీవుడ్ చిత్రాలు గుర్తుకువస్తాయి. తెలుగులో ఇలాంటి ప్రయత్నం ఎవ్వరూ చేయలేదు. భారతదేశంలో ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వచ్చాయి. ఇలాంటి కథాంశాన్ని ఎంచుకోవడం ఓ రకంగా సాహసమనే అనుకోవాలి. మరీ సైంటిఫిక్‌గా చెబితే తెలుగు ప్రేక్షకుల అభిరుచికి దూరంగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి మన ప్రేక్షకులకు పరిచయమైన ప్రేమ, సెంటిమెంట్, సున్నితమైన దేశభక్తి...ఇలాంటివన్నీ మేళవించి సంకల్ప్ రెడ్డి ఓ కథగా రాసుకున్నారు. తొలి సగమంతా దేవ్ ఆశయాలు, తన ప్రేమకథ, ఈ దేశానికొచ్చిన సమస్య.. వీటితోనే సాగిపోయింది.

ద్వితీయార్థంలో కథ అంతరిక్షంలోకి ప్రవేశిస్తుంది. అంతరిక్షంలో దేవ్ చేసే సాహసాలే ఈ కథకు మూలం. ద్వితీయార్థం మొత్తం అంతరిక్షంలో సాగుతుంది కాబట్టి కొన్ని సన్నివేశాలు తెలుగు ప్రేక్షకులకు కొత్తగా అనిపిస్తాయి. వాటిని దర్శకుడు నడిపించిన విధానం కూడా ఆకట్టుకుంటుంది. తర్వాత ఏం జరుగుతుందా? అనే ఉత్కంఠతను రేకెత్తించగలిగాడు. కాకపోతే ఇక్కడ ఒక ఇబ్బంది ఉంది. సైంటిఫిక్ పదజాలం, శాటిలైట్‌కు సంబంధించిన పద ప్రయోగాలు ఇవన్నీ తెలుగు ప్రేక్షకులకు అంతగా అర్థంకాకపోవచ్చు. అంతరిక్షంలో ఏం జరుగుతుందా? అన్న గందరగోళం నెలకొంటుంది. నిజానికి భారతదేశానికి వచ్చిన సమస్య ఏంటో కూడా ప్రేక్షకుడికి ఓ పట్టాన అర్థంకాదనే చెప్పాలి. సైన్స్ పరిజ్ఞానం ఉన్నవారికి, శాటిలైట్, రాకెట్ సైన్స్ గురించి తెలిసినవారికి సులభంగానే కథాగమనం అర్థం అవుతుంది. జీరో గ్రావిటీకి సంబంధించిన సన్నివేశాలు అంత ప్రభావవంతంగా రాలేదేమో అనిపిస్తుంది. ఇంటర్‌స్టెల్లార్ గ్రావిటీ సినిమాలు చూసినవారికి ఈ కథ కొత్తగా అనిపించకపోవచ్చు. తెలుగు ప్రేక్షకులకు ఆ సినిమాలు కొత్త కాబట్టి ఓ రకంగా అంతరిక్షం సరికొత్త అనుభూతినిస్తుంది.

ఎవరెలా చేశారంటే: వరుణ్ తేజ్ ముందు నుంచీ వైవిధ్యభరితమైన కథలను ఎంచుకుంటున్నారు. ప్రతి పాత్రకు న్యాయం చేస్తున్నారు. ఈ సినిమాలోనూ దేవ్ పాత్రకు తన వంతు న్యాయం చేశారు. వ్యోమగామిగా అతని నటన ఆకట్టుకుంటుంది. లావణ్య త్రిపాఠి పాత్ర చిన్నదే అయినా ఆమెకూ ప్రాధాన్యం ఉంది. అదితి రావు హైదరి వ్యోమగామి పాత్రలో కనిపిస్తారు. ద్వితీయార్థంలో ఆమె పాత్ర కీలకంగా ఉంటుంది. సత్యదేవ్, రఘు, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషించారు. సాంకేతికంగా దర్శకుడి ఆలోచన గొప్పది. మన తెలుగు వాతావరణానికి, ఇక్కడి కమర్షియల్ సూత్రాలకు విభిన్నమైన కథను ఎంచుకున్నారు. తను రాసుకున్న కథను చెప్పే ప్రయత్నంలో ఎక్కడా తడబాటు పడలేదు. పక్కదారీ పట్టలేదు. కాకపోతే ఇలాంటి కథలు ఎంత మందికి చేరువవుతాయని దర్శకుడు ఆలోచించుకుని ఉంటే బాగుండేది. కళాదర్శకుల ప్రతభ, కెమెరా పనితనం అబ్బురపరుస్తాయి. గాల్లో చేసే విన్యాసాలు ఆకట్టుకుంటాయి. పాటలు తక్కువే. నేపథ్య సంగీతం సన్నివేశాలకు తగ్గట్టుగా సాగింది.

# రివ్యూ: పడి పడి లేచె మనసు

ప్రేమకథా చిత్రాలు తీయడంలో తానెంత ప్రత్యేకమో తొలి రెండు సినిమాలతో చాటి చెప్పారు హను రాఘవపూడి. శర్వానంద్ కూడా ప్రేమకథల్లో చక్కగా ఒదిగిపోగలనని 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు'తో నిరూపించారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న మరొక ప్రేమకథే 'పడి పడి లేచె మనసు'. సాయిపల్లవి కూడా తోడవడంతో సినిమా విడుదలకి ముందే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రచార చిత్రాలతో మరిన్ని అంచనాలు పెంచేసింది. మరి అసలు చిత్రం ఎలా ఉందో తెలుసుకుందాం పదండి...



కథేంటంటే: సూర్య (శర్వానంద్) ఫుట్‌బాల్ ప్లేయర్. తొలి చూపులోనే వైద్య విద్యార్థిని అయిన వైశాలి (సాయిపల్లవి)తో ప్రేమలో పడతాడు. సూర్య ప్రేమలో నిజాయతీని గమనించిన వైశాలి కూడా అతన్ని ప్రేమిస్తుంది. ఇంతలో వైశాలి మెడికల్ క్యాంప్ కోసమని నేపాల్ వెళుతుంది. ఆమెను వెతుక్కుంటూ వెళతాడు సూర్య. వైశాలి పెళ్లి ప్రస్తావన తెస్తుంది. పెళ్లి అంటే రాజీపడి బతకడమని... పెళ్లి కాకుండా ప్రేమలో మాత్రమే సంతోషంగా ఉంటామని సూర్య చెబుతాడు. కలిసుండకపోతే చచ్చిపోతామనుకున్నప్పుడే పెళ్లి చేసుకోవాలని, ఏడాది తర్వాత కూడా ఇద్దరికీ అలా అనిపించినప్పుడు, ఇక్కడే పెళ్లి చేసుకుందామని చెబుతాడు. సూర్య అలా చెప్పడానికి కారణమేమిటి? అప్పుడు విడిపోయిన ఆ ఇద్దరూ మళ్లీ  కలిశారా? వైశాలి కోసం ఏడాది తర్వాత నేపాల్ వెళ్లిన సూర్యకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: సంక్లిష్టతతో కూడిన ప్రేమకథ ఇది. పేరుకు తగ్గట్టుగానే రెండు మనసులు ప్రేమలో పడి పడి లేస్తాయి. ఒకసారి ప్రేమలో పడటం సగటు సినిమాల్లో చూసిందే. కానీ ఇందులో రెండుసార్లు ఒకరినొకరు ప్రేమించుకోవడమే ప్రత్యేకత. దర్శకుడు హను రాఘవపూడి తన మార్క్‌ను,  మేధస్సునీ ప్రదర్శిస్తూ కథ, కథనాన్ని నడిపించారు. అందులో కొత్తదనం కనిపించినా... చాలా సన్నివేశాలు సామాన్య ప్రేక్షకుడికి అర్థం కాని, అందుకోలేని విధంగా అనిపిస్తాయి. తొలి సగభాగం సూర్య, వైశాలి మధ్య ప్రేమ సన్నివేశాలతో సాగుతుంది. కోల్‌కతా నేపథ్యం కొత్త అనుభూతిని పంచుతుంది. భయంగా ఉన్నట్లు నటిస్తూ ప్రేమించడం అనే కాన్సెప్ట్ కొత్తగానే ఉన్నప్పటికీ... దాని చుట్టూ అల్లిన సన్నివేశాల్లో మాత్రం కొత్తదనం కనిపించలేదు. హాస్యం కోసం చేసిన ప్రయత్నాలు కూడా పెద్దగా ఫలించలేదు. విరామానికి ముందు నేపాల్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు మాత్రం చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ద్వితీయార్థంలో ప్రేమజంట మరోసారి ప్రేమించుకోవాల్సి రావడంతో... తొలిభాగంలోని సన్నివేశాల్నే మరోసారి తెరపై చూస్తున్నట్టు అనిపిస్తుంది. హాస్యం కోసం చేసిన ప్రయత్నాలూ ఆకట్టుకోలేదు. మెమొరీ లాస్ చుట్టూ అల్లిన డ్రామా కథకి కీలకం.

ఎవరెలా చేశారంటే: శర్వానంద్, సాయిపల్లవిల నటన చిత్రానికి ప్రధాన బలం. వారిద్దరూ తమ పాత్రలకి ప్రాణం పోశారు. తెరపై సూర్య, వైశాలి పాత్రలే కనిపిస్తాయి. ప్రేమకథలకి కెమిస్ట్రీ కీలకం. శర్వా, సాయిపల్లవిల మధ్య మంచి కెమిస్ట్రీ పండింది. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, సునీల్ తదితర హాస్యబృందం పరిధి మేరకు నవ్వించింది. ప్రియా రామన్ కథానాయకుడికి తల్లిగా కనిపించింది. ఆమె పాత్రకి ప్రాధాన్యం పరిమితమే అయినా చక్కటి భావోద్వేగాలు పండించింది. మురళీ శర్మ కథానాయిక తండ్రిగా కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నత స్థాయిలో ఉంది. జయకృష్ణ గుమ్మడి కెమెరా కోల్‌కతా, నేపాల్ అందాల్ని, భూకంపం నేపథ్యంలో సన్నివేశాల్ని చాలా బాగా చూపించింది. పాటల చిత్రీకరణ కూడా చాలా బాగుంది. విశాల్ చంద్రశేఖర్ సంగీతం తాజాదనాన్ని పంచింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి రాసుకున్న కథ, కథనాలు కొత్తగానే ఉన్నప్పటికీ.. వాటిల్లో సంక్లిష్టత చాలాసార్లు గందరగోళంగా అనిపిస్తుంది.



# రివ్యూ: జీరో

బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ నటించిన చివరి రెండు చిత్రాలు నిరాశకలిగించాయి. రయీస్, జబ్ హ్యారీ మెట్ సెజల్ చిత్రం బాక్సాఫీస్ వద్ద డీలాపడిపోయాయి. దాంతో తన తర్వాతి కథను చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలని అనుకున్నారు. అలా జీరో చిత్రం పట్టాలెక్కింది. ఇందులో షారుక్ ఖాన్ మరుగుజ్జు పాత్రలో నటించడం విశేషం. కత్రినా కైఫ్ తాగుడుకు బానిసైన సూపర్‌స్టార్‌గా, అనుష్క శర్మ సెరేబ్రల్ పాల్సీతో బాధపడుతున్న నాసా శాస్త్రవేత్తగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. మరి ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన జీరో చిత్రం షారుక్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తెస్తుందా? చూద్దాం.



కథేంటంటే: బౌవ్వా సింగ్(షారుఖ్)కు ఎత్తు తక్కువే కానీ చమత్కారం, అహంకారం మాత్రం ఎక్కువ. అందమైన అమ్మాయినే పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. మ్యారేజ్ బ్యూరోలో ఆఫియా(అనుష్క శర్మ) అనే అమ్మాయి ఫొటో చూసి ఆమెను పెళ్లిచేసుకోవాలనుకుంటాడు. తీరా వెళ్లి చూస్తే ఆమె నడవలేదని, జబ్బుతో చక్రాల కుర్చీకే పరిమితమైందని తెలుస్తుంది. దీంతో నిరాశపడతాడు బౌవ్వా. అయినప్పటికీ ఏదో వంకతో ఆఫియాను కలుస్తుంటాడు. మూడడుగులుండే తనను పెళ్లి చేసుకోవడానికి సినిమా హీరోయిన్లు దొరకరన్న నిజం ఒకానొక రాత్రి బౌవ్వాకు బోధపడుతుంది. దీంతో ఆఫియాకు ప్రపోజ్ చేస్తాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు బౌవ్వాకు బబితా కుమారి (కత్రినా కైఫ్) అనే ఓ సినిమా హీరోయిన్‌తో అనుకోకుండా పరిచయమేర్పడుతుంది. ఆ పరిచయం అతన్ని బబితా ఇంటికి ఆహ్వానించేవరకూ వెళ్తుంది. అలా బౌవ్వా మనసు బబితా మీదకు మళ్లుతుంది. కానీ బబితా అతన్ని ఇంటి నుంచి గెంటేసే పరిస్థితి వస్తుంది. అందుకు కారణమేంటి? ఆ తర్వాత బౌవ్వా సింగ్ ఏం చేశాడు? తదితర విషయాలు తెరపై చూడాలి.



ఎలా ఉందంటే: ఇలాంటి మరుగుజ్జు పాత్రలో గతంలో విలక్షణ నటుడు కమల్ హాసన్ నటించారు. ఆ తర్వాత ఇలాంటి తరహా పాత్రను ఎంచుకున్న ఏకైక నటుడు షారుకే. సినిమాలో షారుక్‌ను చూస్తున్నంతసేపు కామెడీగానే ఉంటుంది. ప్రథమార్థం మొత్తం షారుక్ పాత్ర, తన కుటుంబం గురించే ఉంటుంది. అసలు కథ ద్వితీయార్థం నుంచి మొదలవుతుంది. అనుష్కను పెళ్లి చేసుకోవాలని షారుక్ ఆమెను కలవడానికి వెళ్లినప్పుడు వచ్చే సన్నివేశాలు నవ్వులు పూయిస్తాయి. అర్థంకాని ఆంగ్లంలో షారుక్ చెప్పే డైలాగులు ఫన్నీగా ఉంటాయి. ఆ తర్వాత కత్రినా కైఫ్ పాత్రతో వచ్చే సన్నివేశాలు అక్కడక్కడా బాధ కలిగిస్తాయి. ద్వితీయార్థంలో కొన్ని చోట్ల సన్నివేశాలు సాగదీతగా అనిపిస్తాయి. సల్మాన్ ఖాన్, శ్రీదేవి, కాజోల్, కరిష్మా కపూర్, ఆలియా భట్, అభయ్ డియోల్, మాధవన్ అతిథుల్లా కనిపించి కాసేపు అలరిస్తారు. నిర్మాణ విలువలు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు తగ్గట్టుగా రిచ్‌గా ఉన్నాయి. అజయ్, అతుల్ అందించిన సంగీతం బాగుంది.

ఎవరెలా చేశారంటే: ఇందులో షారుక్, అనుష్క శర్మ పాత్రలే ప్రధానం. మరుగుజ్జు పాత్రలో షారుక్ నటన ఆకట్టుకుంటుంది. అతను మాట్లాడుతున్నంత సేపు ఏదో చిన్నపిల్లాడు మారాం చేస్తున్నట్టు ఉంటుంది. సెరేబ్రల్ పాల్సీతో బాధపడుతున్న నాసా శాస్త్రవేత్త ఆఫియాగా అనుష్క చాలా బాగా నటించారు. ఈ జబ్బుతో బాధపడుతున్నప్పటికీ ఆమె శాస్త్రవేత్తగా మంచి పేరు తెచ్చుకోగలిగిందే కానీ జీవితంలో చిన్న చిన్న విషయాలను కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేక ఆమె పడే బాధ కన్నీరుపెట్టిస్తుంది. సూపర్‌స్టార్‌గా కత్రినా కైఫ్ బబితా కుమారి పాత్రలో అదరగొట్టేశారనే చెప్పాలి. గత సినిమాలతో పోలిస్తే కత్రినా ఈ చిత్రంలోనే బాగా నటించారనిపిస్తుంది. తన అందం, డ్యాన్సులతో ప్రేక్షకుడిని కట్టిపడేశారు. మిగిలిన పాత్రలు తమ పరిధి మేర చక్కగానే నటించారు.

## నమ్మకం, నాణ్యతకు మారుపేరు

# సీఎంఆర్ షాపింగ్ మాల్

**రెడీమెడ్ వస్త్రాలు, చీరలకు ప్రత్యేకత**

**బంగారు, వెండి వస్తువులు సైతం లభ్యం**

**సామాన్యులకు సైతం అందుబాటు ధరలు**

**ప్రఖ్యాత సినీనటి పూజా హెగ్డే**



కాకినాడః భారత దేశ సాంప్రదాయాలకు అనుగుణమైన షాపింగ్ మాల్‌గా సీఎంఆర్‌ను పేర్కొనవచ్చని సినీ నటిపూజా హెగ్డే పేర్కొన్నారు. కాకినాడ టౌన్ హాల్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆం షాపింగ్ మాల్‌ను హెగ్డే ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా హెగ్డే మాట్లాడుతూ వస్త్ర రంగంలో పేరుగాంచిన షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందగా ఉందన్నారు. రెడీమెడ్ వస్త్రాలు,చీరలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. మగువలు మెచ్చే అన్నిరకాల వస్త్రాల నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రత్యేకత అన్నారు.

ఈసందర్భంగా సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ సుమారు 40 సంగలుగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొంటూ నాణ్యమైన , విభిన్న రకాల వస్త్రాలను సమాహారంగా కొత్త షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేసినందుకు సామాన్య ప్రజలకు సైతం అందుబాటు ధరల్లో వస్త్రాలు అందుబాటులో ఉన్నందున ఎంతో ఉత్సాహంగా కొనుగోలు చేసి తీసుకువెళ్ళగలుగుతున్నారని పేర్కొన్నారు

నమ్మకం, నాణ్యతకు మా సీఎంఆర్ చిరునామాగా మిగులుతుందని ఆయన తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, తమ అభిరుచులకు తగ్గ వస్త్రాలను అందించడమే తమ ధ్యేయమన్నారు.

అనంతరం డైరెక్టర్లు మోహన్‌బాలాజీ, రాజేశ్వరిలు మాట్లాడుతూ రూ. 100 నుంచి రూ.20వేల వరకు అన్నిరకాల వస్త్రాలు ఈ షాపింగ్ మాల్‌లో లభిస్తాయన్నారు.

అంతేకాక 916 కెడిఎం బంగారం, వెండి వస్తువులు తక్కువ ధరతో లభిస్తాయన్నారు.





ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి, మేయర్ సుంకర పావని, తెలుగుదేశం నాయకులు సుంకర తిరుమల కుమార్, కాకినాడ చందనా బ్రదర్స్ అధినేత మల్లిబాబు, రాజమహేంద్రవరం చందనా బ్రదర్స్ అధినేత చందన రమేష్, కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, బలువూరి రామకృష్ణ, భాజాపా నాయకులు సాయి పైడా వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల వెంకట రమణ, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్ మార్గంలో ఘోర ప్రమాదం

**కొండ చరియలు విరిగిపడి ఏడుగురు మృతి**

రుద్రప్రయాగ్: ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లా బన్స్‌వారాలో ఘోర ప్రమాదం జరిగింది. కేదార్‌నాథ్‌కు వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడి ఏడుగురు కార్మికులు మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న విపత్తు నిర్వహణ సిబ్బంది శిథిలాల నుంచి ఐదుగురిని సజీవంగా బయటకు తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కార్మికులు కొండను తొలిచి రహదారి నిర్మాణ పనులు చేపడుతుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## జీవీఎంసీ పనుల్లో పర్యవేక్షణ కరువు ...!

- వర్క్ ఇన్స్పెక్టర్ చేతిలో జీవీఎంసీ కాంట్రేక్ట్ పనులా!
- కీలుబొమ్మలుగా మారిన జోన్ -4 ఎ.ఈ .లు
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఈ .ఈ .లు
- శంకుస్థాపన కార్యక్రమంలోనూ అదే తీరు
- శంకుస్థాపనకి హాజరు కాని గుత్తేదారులు



విశాఖపట్నంః జివిఎంసి జోన్ -4 పరిధిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది . ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో ప్రజాధనంతో అనేక అభివృద్ధి పనుల చేపట్టారు. ఇంతవరకు బాగున్నా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ఎంత ... ? , ఉత్తర నియోజకవర్గం పరిధిలో జివిఎంసి ఇప్పటి వరకు చేపట్టిన పనులు ఎవరు పర్యవేక్షించారు .. అన్న ప్రశ్నకు జివిఎంసి జోన్ - 4 అధికారుల వద్ద సరైన సమాచారం లేకపోవడం కొసమెరుపు ... ఇదిలా ఉండగా, జివిఎంసి 41 వ వార్డు పరిధిలో ఐ.టి.ఐ కూడలి వద్ద సుమారు 70 లక్షల వ్యయంతో గురువారం సాయంత్రం చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు సాక్ష్యాత్తు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వచ్చి పనులకు శంకుస్థాపన చేసిన జివిఎంసి వర్క్స్ ఇనస్పెక్టర్ దర్శం ఇచ్చారు తప్ప కనిషం సంబంధిత కంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడం దురదృష్టకరం ...

ఇప్పటికైనా ప్రజాధనం వినియోగించి చేపడుతున్న అభివృద్ధి పనులకు జివిఎంసి ముఖ్య అధికారులు పర్యవేక్షిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .

## విశాఖ పోర్టు ట్రస్ట్‌కు అవార్డుల పంట

**పరిశుభ్రతకు రెండో స్థానం**

విశాఖపట్నంః స్థానిక పోర్టు ట్రస్టును అవార్డులు ముంచెత్తాయి. పరిశుభ్ర పోర్టులకు కేంద్ర నౌకా రావాణాయానా శాఖ ప్రకటించిన అవార్డులలో విశాఖపట్నం పోర్టు ట్రస్టు రెండో స్థానం పొందింది. వరుసగా మూడు సార్లు ఈ అవార్డును సాధించి విశాఖపట్నం పోర్టు నూతన వరవడిని సృష్టించింది. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ పఖ్వాడా రెండు విభాగాల్లో రెండో స్థానం పొంది విశాఖ ప్రతిష్టను ఇనుమడింప జేసింది. కేంద్ర నౌకా రవాణా యాన శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా పోర్టు చైర్మన్ అవార్డును ఢిల్లీలో స్వీకరించారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు మరో అరుదైన అవార్డును సాధించింది. ఏటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే స్వచ్ఛ అవార్డులలో విశాఖపట్నం పోర్టు ట్రస్టు రెండో స్థానం పొందింది. వరుసగా 2016,2017,2018 సంవత్సరాల్లో విశాఖపోర్టు ఈ అవార్డును సాధించింది.

ఏటా స్వచ్ఛ సర్వేక్షన్ కేటగిరి కింద ఇచ్చే అవార్డులలో సెకండ్ క్లీనెస్ట్ పోర్టు అవార్డును అందుకుంది. అదే విధంగా స్వచ్ఛ పఖ్వాడా పేరుతో ఏటా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో నిర్వహించే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో దేశంలోనే రెండో స్థానాన్ని విశాఖపట్నం పోర్టు ట్రస్టు సొంతం చేసుకుంది. ఈ ఏడూ ఒకే సారి రెండు అవార్డులు సాధించి పోర్టు నూతన వరవడిని సృష్టించింది.

ఏటా పోర్టులో కాలుష్య నివారణ కోసం పోర్టు యాజమాన్యం పలు కార్యక్రమాలను చేపడుతోంది. కాలుష్య నివారణకు పోర్టు ప్రాంతం చుట్టూ 7.5 మీటర్ల ఎత్తైన గోడలు నిర్మించడం, పోర్టు పరిసర ప్రాంతాల్లో నీటిని చిలకరించి దుమ్ము రేగకుండా చూడటం, స్టాక్ యార్డులలో కవర్ లను కప్పి ఉంచడం, మురుగునీటిని శుద్ధి చేసి ఆ నీటిని పోర్టు అంతర్గత అవసరాలకు వాడుకోవడం వంటి కార్యక్రమాలను విశాఖపట్నం పోర్టు అధికారులు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు పోర్టుకు అవసరమైన విద్యుత్ ను 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం ద్వారా పొందడంతో పాటు మిగిలిన కరెంట్ ను గ్రిడ్ కు విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందుతోంది.

పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమాన్ని సైతం పోర్టు యోజ్ఞంలా కొనసాగిస్తోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా పోర్టులో చేపడుతున్న కాలుష్య నివారణ చర్యలన్నింటిని పరిశీలించిన కేంద్ర బృందం పోర్టు చేపట్టిన కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో రెండో పరిశుభ్ర పోర్టుగా అవార్డును ప్రకటించింది.

వరుసగా మూడో ఏడాది కూడా పోర్టు ఈ అవార్డు సాధించడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పోర్టు ఈ ఘనతను సాధించడంలో తమ వంతు తోడ్పాటును అందించిన పోర్టు సిబ్బందిని చైర్మన్ ప్రసంసించారు.

## జీఎస్‌టీ ఓ స్టుపిడ్ ఐడియా

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) ఓ స్టుపిడ్ ఐడియా అని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం విమర్శించారు. ఈ మేరకు ఆయన కేంద్రంపై ట్విటర్ ద్వారా విమర్శలు గుప్పించారు. శనివారం జీఎస్‌టీ మండలి సమావేశం జరగనున్న నేపథ్యంలో ఆయన ఈ ట్వీట్ చేశారు. జీఎస్‌టీ రిటర్న్ ఫైలింగ్ చేయడాన్ని మరింత సరళతరం చేయాలనే విధానం గురించి సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఎనిమిది రకాల పన్నులను ఒకే పరిధి కింద తీసుకువచ్చి 2017 జులైలో భాజపా జీఎస్‌టీను అమలు చేయడం ఓ స్టుపిడ్ ఆలోచన అని చిదంబరం ట్వీట్ చేశారు. జీఎస్‌టీ రిటర్న్ ఫైలింగ్ విధానాన్ని సరళతరం చేయడం గురించి జీఎస్‌టీ మండలి రేపటి సమావేశంలో చర్చించనుంది. అంటే ఈ 18 నెలలు రిటర్న్ ఫైలింగ్‌ను సులభతరం చేయలేదా? అని చిదంబరం ప్రశ్నించారు. జీఎస్‌టీ ఒకే రేటుగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, తాను అన్నది సరైనదేనని అన్నారు. జీఎస్‌టీ గురించి రాహుల్ విమర్శించిన మరుసటి రోజే చిదంబరం కూడా ట్వీట్ చేశారు.

ANNAMALAI UNIVERSITY
Directorate of Distance Education
COURSES OFFERED
B.A., B.Com, BBA, BCA, B.Sc, M.A., M.Com, M.Sc., B.Lisc., M.Lisc., PG - MBA, MCA, Diploma, PG.Diploma, Computer Science and IT Courses, Industrial Safety, Lateral entry programs
UG & PG Discontinue Students
Direct Eligible Final Year
9603485698, 6281490615

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు

# అవిశ్రాంతం కష్టపడతా

- జగనన్న పుట్టినరోజున యువతకు క్రీడాపరికరాల పంపిణీ
- పేదలకు వస్త్రాల పంపిణీ, కిక్ బాక్సింగ్ కిట్ల అందజేత
- విశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నంః జగన్ అన్న జన్మదిన సందర్భంగా విశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో బహిరంగ సభ నిర్వహించి కేక్ కటింగ్ చేసి పేద మహిళలకు చీరలు, అలాగే యువక్రీడాకారులకి కిక్ బాక్సింగ్ కిట్లను పంపిణి చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నగర పార్టీ అధ్యక్షుడు మళ్ళా విజయ్ ప్రసాద్ స్థానిక సమన్వయకర్త రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా మళ్ళా విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు ఏ విధంగా ప్రజలని మోసం చేస్తున్నాడో ఈ విధంగా జగన్ ప్రజాసంక్షేమం కోసం పరితపిస్తున్న ఒక్కసారి ఆలోచించి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇంత మంచి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ క్రీడారంగంలో యువతని ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతూన్న కొండా రాజీవ్ గాంధీని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ జగన్ అన్న జన్మదినాన్ని సంక్షేమ దినోత్సవంగా చేసుకోవటం చాల ఆనందంగా ఉందని జగన్‌ని ముఖ్యమంత్రి చేసేవరకు అవిశ్రాంతంగా కష్టపడతానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామజోగి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, గుత్తుల నాగభూషణం, షరీఫ్ కానక రెడ్డి, బండి దేముడు, విజయ్, వరలక్ష్మి, బుజ్జి రెడ్డి, శ్రీను, సీతారెడ్డి, లండ రమణ తదితరులు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com